THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

(02053)

సంపుటి: 19 సంచిక: 41 ** హైదరాబాద్, ఆదివారం 13-2-1966 ** 6 పేజీలు 10 పైసలు

చిట్టెలుకవల్ల వందఇండ్లు దగ్ధం

బొంబాయి, ఫిబ్రవరి 12

బొంబాయిలోని పారిశ్రామిక నివాసప్రదేశంలోని ఒక గుడిసెలో చిట్టెలుకవల్ల రగిలిన నిప్పు దావానలమై వందగుడిసెలు దగ్ధమవడానికి కారణమై మూడువందలమందిని నిరాశ్రయులు చేసింది. ఈ అగ్నిప్రమాదంవల్ల ఎవరూ గాయపడడం లేక చనిపోవడము సంభవించ లేదు.

ఈ ఎలుక పరుగెత్తడంలో వెలుగుతున్న దీపం పక్కాలపై బడి నిప్పంటుకుని మిగతా గుడిసెలకు వ్యాపించింది. ఈ ప్రమాదము రాత్రిపూట అంతా నిద్రపోతున్నసమయంలో జరిగింది.

వివాహములకొఱకు

బనారస్ మరియు ఫ్యాన్సీ సిల్క్ చీరలకై

దయచేయండి:

ఆర్. ఆర్. గోపాల్

పత్తర్ గట్టి, - ఫోన్: 41854 - హైదరాబాద్

SABA-

కాశ్మీర్‌పై భారత వైఖరి మారదు

స్వర్ణసింగ్ స్పష్టీకరణ: తాష్కెంట్ ప్రకటనకు కాంగ్రెసు మహాసభ ఏకగ్రీవామోదం

నెహ్రూనగర్, ఫిబ్రవరి 12

జమ్ము-కాశ్మీర్‌ను గురించి భారతవైఖరిపట్ల ఎవ్వరూ ఎట్టి సందేహాలూ పెట్టుకోనక్కరలేదని కేంద్ర విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ కాంగ్రెసుమహాసభా వేదికనుండి ఈ ఉదయం ప్రకటించారు. అనంతరం తాష్కెంట్ ప్రకటన తీర్మానాన్ని కాంగ్రెసుమహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

కాంగ్రెసు మహాసభ ఉదయము సమావేశము 1 గంటకు ముగిసింది. సాయంత్రం 8 గంటలకు తిరిగి మహాసభ సమావేశమై ఆహారవిధాన తీర్మానాన్ని పరిశీలించింది.

తాష్కెంట్‌కు భారతప్రతినిధివర్గ పక్షంనుండి వెళ్ళివచ్చిన సర్దార్ స్వర్ణసింగ్ కాశ్మీరువిషయంలో భారత వైఖరి మన్పట్టమూ, అసందిగ్ధమూ నన్నారు. తాష్కెంట్‌కు వెళ్ళేముందు, తాష్కెంట్‌లోనూకూడా ఆ విషయం స్పష్టపరుపబడిందన్నారు. జమ్ము-కాశ్మీర్ భారతాంతర్భాగంగానే ఉంటుంది. కాశ్మీర్‌రాష్ట్రంపై భారత సార్వభౌమాధికారాన్ని గురించి రాజీపడ్డే మాటేలేదు అని సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు. మనలక్ష్యాలను సాధించగలిగామని గట్టిగా నమ్మిన తరువాతనే స్వర్గీయ శాస్త్రి తాష్కెంట్ ప్రకటనపై సంతకాలు చేశారన్నారు. ఆ ప్రకటనవల్ల గౌరవప్రదంగా ఆసియాలోను, ప్రపంచంలోను శాంతిశక్తులు బలపడ్డాయని ఆయన ప్రస్తావించారు.

అన్నివిధాలాశ్రీ శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సరస్పరం అంతర్జాతీయవ్యవహారాల్లో జోక్యంకలిగించుకోరాదని ఉభయపక్షాలూ ఆమోదించినప్పుడు పాకిస్తాన్ కమునుండి ఇతర దేశాలనుండి సువచనాలు ఉపసంహరించుకోవానికి ఒప్పుకోడంకన్న గౌరవప్రదమైనదేదీ ఉండజాలదని సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి జి. ఎం. సాదిఖ్ తాష్కెంట్ ప్రకటన తీర్మానముపై ప్రసంగిస్తూ ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య మాత్రమే సంబంధాల అభివృద్ధికి అది మూలంకాగలదని ఆశించాడు. తిరిగి ఉభయ దేశాల ప్రజలూ పోరదులవలె మెలగి శాంతి సౌభాగ్యాలను అనుభవించగలరనీ మళ్ళీ ఉభయ ప్రజలూ సఖం కావచ్చుకూడానని సాదిఖు పేర్కొనగా హర్షధ్వనులు చేలరేగాయి. ఇండియా-పాకిస్తాన్‌లమధ్య ఇరుపై అమెరికా- కెనడాల మధ్య ఉంటున్న సంబంధాలుండగలవని సాదిఖు ఉదాహరించాడు. కాశ్మీర్‌ను గూర్చి విదేశాల్లో ఏమేమి ప్రకటింపబడుతున్నా విశ్వసింపరనీ భారతీయులు ఆత్మశుద్ధిగా వ్యవహరించాలనీ ఆయన అన్నాడు. కాశ్మీర్‌లోని పౌరశాటు దార్లపట్ల భారతప్రభుత్వం తన ఇష్టం వచ్చినరీతిని వ్యవహరించవచ్చు నన్నారు. జవాన్లకాయన అభినందన లందజేశాడు.

కేంద్ర ఉక్కుగనులశాఖ డిప్యూటి మంత్రి శ్రీ పి-సి- సేఠీ మాట్లాడుతూ వీటిన్నింటి. పశ్చిమజర్మనీ సమస్యల పరిష్కారానికికూడా మరో తాష్కెంట్ సమావేశం జరగాలని కోరారు.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ తీర్మానాన్ని బలపరిచారు. శ్రీ ఆర్-ఎస్-పాండే (ఎం. పి.) మాట్లాడుతూ మళ్ళీ పాకిస్తాన్ దండయాత్ర చేస్తే మళ్ళీ పూర్వంతీరునే జవాబివ్వబడుతుందన్నారు శ్రీ పి-డి-టాండన్ (యుపి). శ్రీ పురుషోత్తమలాల్ శర్మ (రాజస్థాన్). జగత్‌పాల్ సింగ్ (ఎం-పి) మీర్ ఖాసిం (కాశ్మీర్ కాంగ్రెసుకార్యదర్శి) కూడా మాట్లాడారు.

....

30 దేశాల దౌత్య ప్రతినిధులతో శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశం

నెహ్రూనగర్, ఫిబ్ర 12

ఈనెల 16న ఢిల్లీలో ముప్పదిదేశాల దౌత్య ప్రతినిధులతో కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యము సంప్రదిస్తారు. భారత ఆహార పరిస్థితిని ఈ విదేశాల ప్రతినిధులకు వివరించడము ఆ దేశాల నుండి లభించగల సహాయాన్ని మదింపువేసుకోవడానికి ఈ సమావేశం అవకాశాన్ని యివ్వగలదు-

భారత ఆహార కొరత నివారణలో తొడ్పడటానికి ఇప్పటివరకు కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, నెదర్లాండ్స్ ఆదుకున్నిని చూపాయి.

దారిద్ర్యనిర్మూలనకు సమధికోత్సాహంతో కృషి

కాంగ్రెసు అధ్యక్షోపన్యాసం:

ప్రభుత్వరంగంలో పరిశ్రమలస్థాపన అధికార వికేంద్రీకరణ ఆవశ్యకత

నెహ్రూనగరు, ఫిబ్రవరి 12

ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు కేంద్ర ప్రభుత్వమొక్కటే అధికారాన్ని కేంద్రీకృతం చేసుకోకుండా ఆ బాధ్యతలను రాష్ట్రాల స్థాయికి వికేంద్రీకరించటం అవసరమని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు ఈ ఉదయము 70వ కాంగ్రెసు మహాసభా వేదికనుండి తమ అధ్యక్షోపన్యాసములో సూచించారు, సోషలిస్టు గమ్యాన్ని సత్వరించేందుకు మనం కృషి చేయాలన్నారు.

మనగమ్యంసోషలిజమని పదకొండు సంవత్సరాల క్రితం కాంగ్రెసు ప్రకటించిందనీ, ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ధనిక, పేద భారతమధ్యనున్న వ్యత్యాసాన్ని తొలగించకపోగా కనీసం వారిమధ్యనున్న వ్యత్యాసాన్ని కూడా తొలగించలేక పోయామని శ్రీ కామరాజన్నారు.

తమిళంలో ప్రసంగం

నేడు జైపూరు కాంగ్రెసు సమావేశములో అధ్యక్షులు శ్రీ కామరాజ్ వేదికమీదకువచ్చి తమ ఉద్యోపన్యాసము తమిళంలో ఉన్నదనీ దాని హిందీ అనువాదాన్ని సేవాదళ వలంటీరు శ్రీ సుబ్బారావు చదువుతారనీ ప్రకటించగానే హిందీ ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులు "తమిళములో వున్నాసరే అధ్యక్షులు తమ అధ్యక్షోపన్యాసాన్ని ఇవ్వవలసి దేనని పట్టుపట్టారు. వీరి అభీష్టానుసారం శ్రీ కామరాజ్ తమిళంలోనే అధ్యక్షోపన్యాసం చేశారు. వీరి ఉపన్యాసం-కాగానే ప్రతినిధులూ, ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు తర్వాత వీరి ప్రసంగపు హిందీ అనువాదం చదువబడింది.

నెహ్రూనగర్‌లో రూపొందిన స్వామిమాన్‌సింగ్ స్టేడియం మైదానములో ఏర్పాటయిన పందిరిలో ఈ ఉదయం 9-80 లకు వందేమాతరము గీతాలాపనతో 70వ కాంగ్రెసు మహాసభ ప్రారంభమైంది. వాతావరణం మేఘావృతమైన డి. రివ్వున చలిగాలి వీస్తున్నా సమావేశస్థలమంతా ప్రతినిధులతో, ప్రేక్షకులతో కిక్కిరిసి పోయింది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధాని శ్రీమతి ఇందిర, కేంద్ర మంత్రులు, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, కార్యవర్గసభ్యులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు వేదికమీద ఆసీనులయ్యారు. వేదిక వెనుక స్వర్గీయులయిన మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ లాల్ బహద్దర్ శాస్త్రి చిత్రపటాలు అలంకృతమయ్యాయి.

తొలుత రాజస్థాన్ సమాచార మంత్రి మహాసభల స్వాగత సంఘాధ్యక్షుడు అయిన శ్రీ హరదేవతోషి పూలమాలలు వేసి స్వాగతోపన్యాసమిచ్చారు. (విడిగా ఇదే వార్తతో జోడించి ఇవ్వబడింది —సం॥) పిమ్మట అధ్యక్షులు శ్రీ కామరాజ్ తమిళములో అధ్యక్షోపన్యాసమిచ్చారు.

ఉత్సాహరంగములో రాష్ట్రాలు కూడా పెద్దమొత్తున పాల్గొనకపోయినట్లయితే దేశంలో సంపద పేదిగా కాకుండా చేయలేమని శ్రీ కామరాజ్ నేడు తమ అధ్యక్షభాషణలో పేర్కొన్నారు.

పరిశ్రమలు- లైసెన్సింగ్ విధానం

దేశంలో ప్రవేశపెట్టబడ్డ లైసెన్సింగ్ విధానాన్ని సమీక్షించవలసిందిగా నియమించిన కమిషన్ నివేదికను ప్రస్తావించి కాంగ్రెసు సంస్థ ప్రకటించిన సోషలిస్టు ధ్యేయందృష్ట్యా ఈ నివేదికను పరిశీలించుటకు ఒకసబ్ కమిటీని నియమించాలని అధ్యక్షులు సూచించారు.

ఈ నివేదిక దృష్ట్యా ప్రభుత్వం ఎట్టి చట్టాలను చేయదలచినా ఒక పారిశ్రామికవేత్త పొందినవారు ఆ పరిశ్రమను స్థాపించారాలేదాఅని, ఒకసారి పరిశ్రమలస్థాపనకు ప్రభుత్వంవద్ద అప్పులుతీసికొన్నవారు దానిని తిరిగిచెల్లించలేదా అనువిషయాలను విచారించిన తర్వాతనే వారికి కొత్తలైసెన్సులుఇవ్వటంగాని, కొత్త అప్పులను మంజూరు చేయటంగాని జరగటం మంచిదని అధ్యక్షులు సూచించారు.

విదేశీ మారకద్రవ్యం అవసరము లేకుండానే ఏర్పాటు చేయదగిన పరిశ్రమలస్థాపనకు లైసెన్సులు పొందవలసిన అవసరంలేదని ప్రకటించటము మంచిదన్నారు. దేశీయ ఉత్పత్తులపై పరిమితులు విధించటం తగదన్నారు

వినియోగదారుకు అనుకూలముగా నిత్యజీవితావసర వస్తువుల ధరలు ఉండటానికి వీలుగానూ సామాన్య ప్రజలు వాటిని ఉత్పత్తి చేయుటకు వీలుగా ప్రభుత్వరంగాలలో ఈ రకమైన పరిశ్రమలు స్థాపించటం మంచిదని శాము 1964 భువనేశ్వరు కాంగ్రెసులో చేసిన సూచననే శ్రీ కామరాజ్ పునరుద్ఘాటించారు.

ప్రభుత్వ యంత్రాంగంమీదచేసే ఖర్చులు కేంద్రమూ రాష్ట్ర ప్రభుత్వమూ తగ్గించుకొనుటకు తీవ్రంగా ప్రయత్నించాలని కూడా వీరు సూచించారు.

పట్టుదలతో లక్ష్యాలు సాధించాలని ప్రధాని శ్రీమతి గాంధి ఉద్ఘాటన

జైపూర్‌లో 70వ కాంగ్రెస్ మహాసభల సమాప్తి

నెహ్రూనగర్, ఫిబ్రవరి 12

70 వ మహాసభలు నేడు సమాప్తమైనాయి. దాదాపు రెండున్నర గంటల చర్చ అనంతరం కాంగ్రెసు 70 వ మహాసభ ఆహార వ్యవసాయ సమస్యపై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

నిన్న విషయ నిర్ణయసభలోవలె ఈ తీర్మానంపై ఎట్టి రభసలేకుండానే సాఫీగా సర్వసభ సమావేశంలో చర్చ సాగిపోయింది.

ప్రజాస్వామ్యం మరియు సోషలిజం అనవలసిన లేకుండా ఆమోదింపబడింది. భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో చేసిన తీర్మానాలు వాగ్దానాల అమలుకు పునరంకితమవుతూ 70 వ కాంగ్రెస్ మహాసభలు నేడు సమాప్తమైనాయి.

ఇండియా-పాకిస్తాన్ల మధ్య శాంతి మిత్రత్వ సాధనకై ఉద్దేశించిన తాష్కెంట్ ప్రకటనను ఈ సభ బలపరచింది. శాంతిసాధనలో తుదిదాకా కృషిచేసిన కీర్తిశేషులు ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి శ్రద్ధాంజలిని ఘటించింది. దేశ ఆహార పరిస్థితిపై చర్చ మిగత అంశాలకన్నా ఎక్కువ సమయాన్ని తీసుకున్నది. ఆహార ధాన్యాల పంపకాన్ని వినియోగాన్ని క్రమబద్ధంచేయాలని పరస్పర ధరలలో అందరికీ తప్పనిసరి ప్రాతిపదికపై సమంగా ఆహార ధాన్యాలు సరఫరా అయ్యేలాచూడాలని కాంగ్రెస్ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది రాష్ట్రాల వారీగాకల ఆహార మండలాల రద్దును కోరుతూ ప్రభుత్వం వెంటనే వస్తుత మండలాల విధానాన్ని పునః పరిశీలించాలని కోరింది.

జాతి ఆకుందయ సాధనలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి జైపూరు కాంగ్రెసు మహాసభ కొత్తశక్తిని బలాన్ని పట్టుదలను ఇచ్చిందని ప్రధాని శ్రీమతి గాంధి కాంగ్రెస్ మహాసభలో ప్రసంగిస్తూ తెలిపారు. మన గమ్యమైన సోషలిజం సాధనలో ప్రగతి ఆశించినంతగా లేదు పోవడానికిగల కారణా సువిచారించి దానికి కాంగ్రెసు అధ్యక్షులు నిర్ణయించనున్నకమిటీ ఉన్నట్లో పాలు తెలిపి మనం ముందడుగువేయడానికి తగిన ఉత్సాహాన్ని ఇవ్వగలదని ఆశించింది. ప్రధాని ముప్పది నిముషాల పాటు వేసిన ప్రసంగాన్ని ప్రజానీకం శద్ధతో ఆలకించింది. కాంగ్రెస్ ఆమోదించిన విధానాల అమలులో కాస్తున్న లోపాలను నిర్మూలించాలని ఆర్థిక స్వాతంత్ర్య సాధనలో ఇంకా ఎంత వెనుకగా ఉన్నామో మనం వేసుకొనాలని కోరారు,

శ్రీమతి ఇందిరాగాంధి, మహాత్మా గాంధి జవహర్‌లాల్ నెహ్రూలాంటి నాయకులు రూపొందించిన ప్రాతిపదిక విధానాలపట్ల తమవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఆ విధానాలలో ఎట్టి లోపాలులేవన్నారు. వీనినే మనజాతి అనుసరించడం అవశ్యకమని ప్రస్తుత ఇబ్బందుల పరిష్కారానికి అవే అనుసరణీయమని అన్నారు. మన ఆదర్శాలను వదలుకోవల్సిన అవసరంలేదన్నారు. ఇప్పుడు మనం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నా ఇదేవిధంగా ఎల్లకాలం విదేశాలపై ఆధారపడవలసిన అవసరంలేదని వీలయినంత త్వరగా ఆహార ధాన్యాల విషయంలో మనం స్వయం ఆధారితం కావాలని అందుకై గట్టి కృషిచేస్తున్నామన్నారు. కాంగ్రెసువాదులు ప్రజలతో సన్నిహిత సంబంధాలకల్గి ఉండాలని వ్యవసాయ ఉత్పత్తి ఆహార ధాన్యాలు పంపకం కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవస్థతో భారాన్ని పంచుకోవాలని ప్రధాని కోరారు. ఆహార ధాన్యాల సమంగా సక్రమంగా పంపకమయ్యేలా చూడాలని అక్రమ లాంభాలను ఎవరినీ అర్జించనివ్వరాదని విద్యార్థి పుదుపు చేయాలని ఆ విధంగా ప్రస్తుత ఆహార కొరతను ఎదుర్కొనాలన్నారు.

ఆర్థిక పరిస్థితి తీర్మానంపై చర్చ జరుగుతుండగా వర్షం ప్రారంభమవడంతో ఈ సాయంత్రం ఏడుగంటలకు కాంగ్రెస్ మహాసభ ముగిసింది ఆర్థిక తీర్మానం ఎకగ్రీవంగా ఎక్కువ చర్చకు గురికాకుండా ఆమోదించబడింది.

మూడుతరాలుగా సైన్యంలో పనిచేసిన మహారాష్ట్ర కుటుంబం

బొంబాయి, ఫిబ్రవరి 11

మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాయందుగల సరంబల్ గ్రామములో ఒక కుటుంబానికి చెందిన మూడుతరాల వారు భారత సైన్యములో చేరి దేశ రక్షణకు కృషిచేశారు- మహారాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన 800 మీటర్ల పొడవు ఫిల్మింలో ఈ విషయంచూపారు-

సుబేదార్ విష్ణుకదం మొదటి ప్రపంచం యుద్ధంలో పోరాడారు-ఆయన కుమారుడు సుబేదార్ అనంత్ రెండో ప్రపంచ యుద్ధములో పని చేశారు- మనుమడు కెప్టెన్ ధనాజీ ప్రస్తుతం సైన్యంలో ఉన్నారు-

ఈ కుగ్రామంలోని ప్రతి కుటుంబము నుండి ఒక్కొక్క వ్యక్తి ఇప్పుడు సయిన్యంలో ఉన్న విషయం కూడా గమనార్హం-

అమెరికా ఆర్థికసహాయ తక్షణ పునరుద్ధరణ

జాన్సన్‌కు శ్రీమతి ఇందిర లేఖ, వచ్చేవారం హంఫ్రీతో చర్చలు

న్యూయార్క్, ఫిబ్ర 12

మార్చి రెండు మూడు వారాల్లో తాను అమెరికా పర్యటనకు వచ్చేదాకా ఆగకుండా వెనువెంటనే ఆర్థిక సహాయాన్ని పునరుద్ధరించాల్సిందిగా భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు లేఖ వ్రాసినట్లు గతరాత్రి న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రచురించింది

వచ్చేవారములో ఢిల్లీలో శ్రీమతి ఇందిరతో మాట్లాడనున్న అమెరికా ఉపాధ్యక్షుడు హుబర్ట్ హంఫ్రీ ఆర్థికసహాయ పునరుద్ధరణను గురించి కూడా మాట్లాడుతాడట. హంఫ్రీ తిరిగివచ్చి నివేదించిన తరువాత జాన్సన్ సహాయం పంపడానికి అనుమతివ్వ వచ్చునని భావించబడుతున్నది.

భారత-చైనాసరిహద్దున మానవ కోట నిర్మాణం

చైనా వ్యూహంపై వాషింగ్‌టన్ పోస్టు పత్రిక వ్యాసంలో వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

చైనా-భారత సరిహద్దు ప్రాంతంలో తన భూభాగంలో 250 మైళ్ళ ప్రాంతంలో చైనా తమ జనాభాకు నివాసవసతులు కల్పిస్తున్నది.

వాషింగ్‌టన్ పోస్టులో ప్రచురితమయిన ఒక వ్యాసంవల్ల ఈ విషయం వెల్లడైంది- లడఖు నుండి అస్సాం సరిహద్దు ప్రాంతంవరకూ చైనా ఇరవైలక్షల జనాభాను ఉంచినట్లు ఇందులో పేర్కొనబడింది.

టిబెట్ చైనా జనాభా 60 లేక 80 లక్షలుండవచ్చని కొందరు అంచనాలు తెలుపుతున్నాయి- టిబెట్ చుట్టూ "మానవకోట" నిర్మించుటే చైనా ఆశయమని వాషింగ్‌టన్ పోస్టు వ్యాసము తెలుపుతున్నది.

తమ సరిహద్దు దేశాలలో ఉద్రిక్త వాతావరణాన్ని పెంచుటకు కూడా చైనావారు ఉపయోగించుకొంటానని ఆ వ్యాసంలో పేర్కొనబడింది.

పాట్నాలో రెండురోడ్డురవాణా బస్సులు దగ్ధం

విద్యార్థులు-బస్సుడిపోసిబ్బంది మధ్య ఘర్షణ చెలరేగినఫలితం

పాట్నా, ఫిబ్రవరి 12

పాట్నా బాంకిపూర్ బస్‌డిపో వద్ద విద్యార్థులు-బస్సుసిబ్బందిమధ్య జగడం చెలరేగి విద్యార్థులు బిహార్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులు రెండింటిని తగులబెట్టారు. ఒక దానిని చెడగొట్టారు. ఈ సంఘటన నేటి ఉదయము పదిన్నర గంటలకు జరిగింది.

ఈరూటు పై విద్యార్థులు ఒకటి రెండుబస్సుల అవసరముగా వేయుమని కోరారని కాని బస్సుడిపో అధికారులు వారికోర్కెను తీర్చజాలక పోవడంతో ఘర్షణ చెలరేగినదని తెలుస్తున్నది. విద్యార్థులు బస్సుడిపో ఆఫీసులో కొరబడి కొన్ని కాగితాలు స్వాధీనంచేసుకొని సమీప కళాశాలలో సమావేశమైనారట. తరువాత జట్లు జట్లుగా వచ్చి మూడు బస్సుల స్వాధీనము చేసుకొని తగులబెట్టారట. కార్పొరేషన్ సిబ్బందిపై విద్యార్థులు దాడి చేయుచున్నారట ఈ సంఘటన తర్వాత నగరంలో బస్సుసర్వీసులు ఆపబడినవి. పాట్నా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డా॥ కె.కె.దత్తా ఈ ఘర్షణలో గాయపడి పాట్నా మెడికల్ కాలేజి ఆస్పత్రిలో చికిత్సపొందిన విద్యార్థిని చూశారు. ప్రశాంతముగా ఉండవలసినదిగా విద్యార్థులకు సలహా ఇచ్చారు. పాట్నా బాంకిపూర్ బస్సుడిపోవద్ద రాళ్ళురువ్వారు.

మార్చిలో ఇండో-పాక్ మంత్రుల స్థాయి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

తాష్కెంటు ప్రకటనాంశాల అమలుగురించి పరిశీలించేందుకు ఇండియా- పాకిస్తాన్‌ల మంత్రుల స్థాయిచర్చలు మార్చిమొదటిభాగములో జరుగవచ్చునని తెలుస్తున్నది.

కరాచీలోని భారత హైకమీషనర్ శ్రీ కేవల్ సింగు నిన్న ఢిల్లీలో సమాలోచనలు ప్రారంభించారు-

ప్రపంచంలో 2 లక్షల 20 వేల సినిమాహాళ్ళు

ఫీచర్ చిత్రాల నిర్మాణంలో ఇండియాకు ఆగస్థానం

న్యూయార్క్, ఫిబ్రవరి 12

ప్రపంచములోకెల్ల అధిక సంఖ్యలో ఫీచర్ చిత్రాలు నిర్మించిన దేశము భారత దేశమేనని యునెస్కో స్టాటిస్టికల్ ఇయర్‌బుక్‌లో వెల్లడి చేశారు, 1968లో స్టాటిస్టిక్స్ ఆధారముగా ఈ ఇయర్‌బుక్ తయారైంది. 1968లో ఇండియాలో 298 ఫీచర్ చిత్రాలు తయారయ్యాయి. మొత్తము 657 ఫిల్మింలు తయారుచేసి జపాన్ ప్రపంచ దేశాలలో అగ్రస్థానం పొందింది. హాంగ్ కాంగ్‌లో 259, అమెరికాలో 191, ఫ్రాన్సులో 141, బ్రిటన్‌లో 113 చిత్రాలు ఆయేడు నిర్మించారు. ప్రపంచము మొత్తము మీద 2 లక్షల 20 వేల సినిమా హాళ్ళున్నాయనీ వాటిలో సీట్ల సంఖ్య 72 మిలియన్‌లనీ ఈ సినిమాలలో 99 వేల రష్యాలో, 6180 యూరోపులో, 25600 ఉత్తర అమెరికాలో ఉన్నాయనీ కూడా అందు తెలుపబడింది.

చైనాతో సంప్రదింపులు

భారతదేశం యెప్పుడూ సిద్ధమానే ఉన్నదని భారత ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

సరిహద్దు వివాద పరిష్కారానికి చైనాతో సంప్రదింపులకు భారతదేశం యెప్పుడూ సిద్ధమునానే ఉన్నదని భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి "లీమాండ్" అన్న పత్రికా విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పినట్లు ప్రకటించబడింది.

పాకిస్తాన్ తోడి వివాద పరిష్కారానికి తాష్కెంటు ఒప్పందం కుదుర్చుకున్న ఈ వాతావరణములోనే చైనాతో కూడా ఎందుకు సంప్రదింపులు సాగించరాదు అన్న ప్రశ్నకు సమాధానంచెబుతూ, భారత ప్రధాని, తామెప్పుడూ అదుకు సిద్ధమేనని చెప్పారు. సంప్రదింపులకు ఒక ప్రాతిపదికను సృష్టించవలసి ఉంటుందన్నారు- పెరిగిన భారత దేశానికి చైనావారు సిరసన ప్రశ్నలను పంపుతున్నారనీ భారతవ్యతిరేక ప్రచారాన్ని చేస్తున్నారనీ శ్రీమతి గాంధీచెప్పారు-

చైనాకు అణు బాంబు ఉన్నదిగనుక. భారతదేశమూ అణుబాంబును ఉత్పత్తిచేయదా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ, బాంబు చేయటము వల్ల ఉపయోగం ఉంటుందని తాము భావించటము లేదనీ, ఒకవేళ బాంబులను ఉత్పత్తిచేసినా అది అణుయుద్ధం ప్రారంభింపకుండా చేస్తుందని గాని, ఒకవేళ అణుయుద్ధం వచ్చినా దాని ప్రయోజనము అతగా ఇందదని గాని గాము విశ్వసించటము లేదని భారత ప్రధానిఅన్నారు-

భారత-పొరుగుదేశాల మధ్య సంబంధాలను ముఖ్యముగా విద్య సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి చేసుకొనుటకు యిదే తగిన సమయమని శ్రీమతి గాంధి అన్నారు

రాజ్యసభ ఉపఎన్నికలలో మహారాష్ట్ర నుండి ఛాగ్లా, అశోక్ మెహతాల పోటీ

నెహ్రూనగర్, ఫిబ్ర 12

రాజ్యసభకు మహారాష్ట్రి నుండి జరిగే ఉప ఎన్నికలలో మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పార్లమెంటరీ బోర్డు పోటీకి నిలబెడుతున్న అర్హుల అభ్యర్థులలో కేంద్ర ప్లానింగ్ మంత్రి అశోక్ మెహతా, విద్యామంత్రి ఎం-సి- ఛాగ్లా ఉన్నారు- మహారాష్ట్ర నుండి రాజ్యసభకు మొత్తం ఏడు ఉప ఎన్నికలు జరుగుతాయి- ఇందులో జరింటికి కాంగ్రెస్ పోటీ చేస్తున్నది- ఏప్రిల్ 2వ తేదితో ఛాగ్లాయొక్క రాజ్యసభ సభ్యత్వ పదవీకాలం ముగుస్తుంది- ఇతను అశోక్ మెహతా శాఖ మిగతా నలుగురు అభ్యర్థులు సి-టి-బాగవూర్, కె-కె-షా, గులాబ్‌రావ్ పాటిల్, బాబాసాహెబ్ సాన్నేకర్-

రు. 2.75 లక్షల విలువచేసే వెండి

విదేశాలకు చేరవేస్తుండగా పట్టుబడి

బొంబాయి, ఫిబ్ర 12

రు. 2.75 లక్షల విలువచేసే 709 కిలోల వెండి కడ్డీలను మధ్యప్రాచ్య దేశాలకు దొంగచాటుగా చేరవేయ ప్రయత్నం జరుగుచుండగా నేటి వేకువజామున దక్షిణ బొంబాయి సమీపపు ఒడ్డున పోలీసులు పట్టుకున్నారు. ఒకలారీ నుండి ఈ వెండిని మోటార్ లాంచిలోకి యెక్కిస్తుండ ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు

ధాయిలాండ్‌నుండి 2లక్షల టన్నుల బియ్యం కొనుగోలుకు ఇండియా తలంపు

బాంకాక్, ఫిబ్రవరి 12

థాయిలాండ్ నుండి బియ్యం కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొనే నిమిత్తం ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వశాఖతో చర్చలకుగాను భారత కేంద్రవాణిజ్యశాఖ కార్యదర్శి ఎ. ఎల్. డియాస్ ఇక్కడికి వచ్చారు, ఆయన థాయి ఆర్థిక వ్యవహారాల అండర్ సెక్రటరీ లెఫ్టినెంట్ జనరల్ అంఫాగన్‌ను కలిసి నిన్న ఉదయం ముచ్చటించారు.

తక్షణం భారతదేశానికి సరఫరా అయేట్లుగా 2 లక్షల టన్నుల బియ్యాన్ని భారతదేశం థాయిలాండ్ నుండి కొనదలుస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ యేడు 1.6 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతులకై థాయిలాండ్ కేటాయించింది, ఎప్పుడూ తమవద్ద బియ్యం కొనే సింగపూర్ మలేషియా, హాంగ్ కాంగ్‌లకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందట.

బియ్యం కొనుగోలు చర్చలకయి ఇండోనేషియా అధికారులు కూడా బాంకాక్ వచ్చినట్లు బియ్యం వ్యాపారస్తులు అంటున్నారు.

ప్రకటన

హైదరాబాద్ నగరములో నల్లకుంట యందు నివాసియగు శ్రీ డి. పుల్లారెడ్డి గారి కుమారుడు రామకృష్ణారెడ్డి వారు కుటుంబములోను స్వాధీనములోను గల హైదరాబాద్ నగరమునందు హైదరాబాద్ లోని హనుమాన్ దేవాలయము ఎదుట గల 450 చ. గజ స్థలమును నాకు అమ్మియుంటు శ్రీ సి. జాఫరాబ్ నిజామి హుస్సేని ఆలమ్ మూసా నివాసి చౌరస్తా, హైదరాబాద్ కొనుటకు నిశ్చయించి బయానా యిచ్చినారు. గనుక సదరు స్థలముపై ఎవరికైనా ఎటువంటి హక్కులు గాని లేక అభ్యంతరము గాని ఉన్నయెడల అట్టి వారందరు ఈ నోటీసు వెలువడిన ఒక వారంరోజుల లోపల వారివద్దగల డాక్యుమెంట్లతో సహా మా కార్యాలయమునకు వచ్చి వారి హక్కును ఋజువుపరచుకొనగలరు. లేనియెడల నాకు అమ్మియుంటు సదరు స్థలమును తన పేర రిజిస్టరు చేయించుకుంటారు.

అప్పారావు తల్వాడ్‌కర్
అడ్వొకేట్
4-8-642 గౌలిగూడ,
హైదరాబాద్

18వ సంయుక్త వారం
శ్రవణపేయమైన సంగీత భాణిలో
హృదయవిదారకమైన సంఘటనలతో
మహోజ్వల గాథ

ఎన్. ఎన్. సిప్పీ వారి:
గుమ్నామ్
(అస్టమన్ కలర్)
(పరోక్షజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్
నౌరంగ్- హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
ప్రకాశ్ అమర్ చాయా
గుల్బర్గా జాల్నా
శారద-నాందేడ్
—విజయ రిలీజ్

నేడే చూడండి:
దేవి ఫిల్మ్స్:
గంగా-కి-లహరెం
(కలర్)



నిర్మాత, దర్శకుడు: దేవిశర్మ
సంగీతం: చిత్రగుప్త
తా॥ సావిత్రి, ధర్మేంద్ర, ప్రేమ్‌కుమార్, కుమ్ కుమ్, నజీర్ హుసేన్.
సుభాష్-ముషీరాబాద్ హైషీష్ మహల్- అమీర్‌పేట్, హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30

నేడు
ఉ॥ 10-30 గంటలకు
ప్రత్యేక ఆటలు:
బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:
రాణి రత్నప్రభ
తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, రేలంగి, గిరిజ.
రాజేశ్వర్- సికింద్రాబాద్

చాంద్ర విశ్వావసు సం॥
మాఘ కృష్ణ నవమి
రా 3-17 అనూరాధ రా 10-3
తెల 4-7 మొ: 5-50 వరకు
(శాలివాహనశకము: 24-11-1887)
18-2-1966 ఆదివారము

చాంద్రీ విశ్వావసు సం॥
మాఘ కృష్ణ దశమి
తె 4-42 జ్యేష్ఠ రా 11-55
వర్జ్యం లేదు
(శాలివాహనశకము:25-11-1887)
14-2-1966 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

13 ఫిబ్రవరి 1966 ఆదివారం

ఆహార పరిస్థితి

—(o)—

జైపూరులో జరుగుచున్న అఖిల భారత జాతీయ కాంగ్రెసు డెబ్బదియవ వార్షిక మహాసభ విషయ నిర్ణయ సంఘములో దేశ ఆహార పరిస్థితిని గూర్చి ఒక అధికార తీర్మానము ఆమోదించబడినది. దేశ ఆహార పరిస్థితిమీద కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయ సంఘము యీ అధికార తీర్మానమును ఆమోదించడానికి ముందు ఆహార సమస్యను గూర్చి తీవ్రమైన, దీర్ఘమైన చర్చ జరిగినది. జైపూరు కాంగ్రెసు విషయ నిర్ణయ సంఘములో ఆహార పరిస్థితి మీద జరిగిన చర్చ వివరమైనదేగాక ఉద్వేక పూరితమైనదని గూడ చెప్పక తప్పదు. దేశములోని వివిధ ప్రాంతాల నుండి, ప్రత్యేకించి ఆహార ధాన్యాల కరువు తీవ్రముగా నున్న ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధులు ఆహార సమస్యను సత్వరముగా పరిష్కరించలేక పోవుచున్న ప్రభుత్వ విధానాల పట్ల తీవ్రమయిన అసంతృప్తిని, ఆందోళనను ప్రకటించినారు. ఇందులో ఆశ్చర్యము లేదు; తిండి దొరకని గడ్డు పరిస్థితి యేర్పడినప్పుడు ప్రజా ప్రతినిధులు తమ అంతరంగిక సమావేశాలలో తీవ్రముగా మాట్లాడడము, ఆందోళన ప్రకటించడము, ఉద్రేకములోనికి రావడము సహజమే. వివిధ ప్రాంతాల సభ్యులు వెల్లడించిన యీ ఆందోళన కారణముగానే అధికార తీర్మానానికి ఒక ప్రధానమయిన సవరణను గూడ ఆమోదించుట జరిగినది.

ఈ సవరణ ప్రకారము వెంటనే, ఆహార మండలాలను రద్దు పరచవలసిన ప్రశ్నను ప్రభుత్వము పరిశీలించవలసి యుండును. ఈ సవరణతో కూడిన తీర్మానానికి అనుగుణముగా ఆహార మండలాలను రద్దు పరచవలసిన ప్రశ్నను గూర్చి కేంద్ర ప్రభుత్వము పునరాలోచించగలదని ఆశించవచ్చును. అయితే కాంగ్రెసు విషయ నిర్ణయ సభలో కేంద్ర ప్రభుత్వ ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అభిప్రాయపడినట్లు వెంటనే గనుక ఆహార మండలాలను రద్దు చేసినచో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని చిక్కులు, యిబ్బందులు యేర్పడక తప్పవు. తీవ్రమయిన యీ కరువు పరిస్థితిలో ఆహార మండలాలను రద్దు చేయడముతోటే ఆహార సమస్య సంతృప్తికరముగా పరిష్కారము కాగలదా? యిది జాగ్రత్తగా ఆలోచించవలసిన సమస్య. వెంటనే యీ కరువు, కాటకాలను యెదుర్కొనడానికి కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు విదేశాల నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనక తప్పదు. అయితే మన ఆహార సమస్యకు యిది శాశ్వతమయిన పరిష్కారము కాదు. శాశ్వతమయిన పరిష్కారము ఒక్కటే; అది ఆహార ధాన్యాల ఉత్పత్తిని అధికము చేయడము, ఆహార ధాన్యాల వంపిణీని సక్రమముగా, సమర్థవంతముగా నిర్వహించడము.

ఇందుకొరకు కేంద్ర ఆహార మంత్రి రెండు మూడు చర్యలను సూచించినారు. నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలములో మధ్యతరగతి చిన్న తరహా నీటివనరులకు అన్నిటి కంటె మించిన ప్రాధాన్యము లభించగలదని. తద్వారా నాణ్యగవ ప్రణాళిక సమాప్తమయ్యే నాటికి దేశములోని వ్యవసాయ క్షేత్రాలన్నిటికి నీటి వసతి యేర్పడగలదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపినారు; యిదొక ఆశా కిరణమే. అయితే మన భూసంస్కరణల విధానాలలోని దొంగలను గూడ తొందరగా తొలగించక తప్పదు. ఇందుకు తోడు మన వ్యవసాయములో ఆధునిక పద్ధతులను ఉపయోగించడము చాల అవసరము, యెరువుల పంపిణీకి శ్రీ సుబ్రహ్మణ్యం అధికమయిన ప్రాముఖ్యాన్ని యివ్వడము సంతోషకరమయిన విషయము. సగటున జపానులో 274 పౌండ్ల యెరువులను వాడుచుండగా మన దేశములో సగటున రెండు పౌండ్లను వాడుచున్నామన్నచో మన వ్యవసాయ స్థాయిని తెలుసుకొనవచ్చును. ఈ పరిస్థితిని దూరము చేయనిచో మన ఆహార సమస్య పరిష్కారము కాదు. పట్టణాలలోని సామాన్య ప్రజలకు సరసమయిన ధరకు ఆహార ధాన్యాలు దొరుకడము, రైతుకు ధర గిట్టుబాటు కావడము యీ రెండు మన ఆహార విధానములో ప్రాధాన్యము వహించవలసియుండును.

కార్యవర్గంనిర్ణయముపై అధ్యక్షునికి ఫిర్యాదు

అనధికార తీర్మానాలకు ఈ సారి ఒకరోజు కేటాయింపునకు వాగ్దానం

నెల్లూనగర్, ఫిబ్ర 12

ఈసారి ఎ. ఐ. సి. సి. సమావేశము పరిశీలనకు కొత్తగా నోటీసివ్వబడే అనధికార తీర్మానాల్ని కూడా చేపట్టాలన్న సూచనకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న సమ్మతించారు.

జైపూర్ కాంగ్రెసు మహాసభల నిమిత్తమే పంపబడిన 186 అనధికార తీర్మానాలకు సమయం చాలక వచ్చే ఎ. ఐ. సి. సి. సమావేశములో పరిశీలించాలని కాగా కొత్త అనధికార తీర్మానాల్ని ఇకఆమోదించరాదనీగత రాత్రి కాంగ్రెసుకార్యవర్గం నిర్ణయించింది.

ఈ ఉదయం విషయ నిర్ణయ సభా సమావేశములో కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయంపై బీహార్ సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా మరికొందరు ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. మునుముందు కాంగ్రెసు సభలకు అనధికార తీర్మానాల్ని పరిశీలనకు గైకొనేందుకు గడువును నిర్ణయించాలనీ కొత్త అనధికార తీర్మానాల్ని తీసుకోవాలనీ వారు కోరారు- వచ్చే సమావేశంలో అనధికార తీర్మానాలకై ప్రత్యేకించి ఒక దినము కేటాయించబడుతుందనీ కాంగ్రెసు అధ్యక్షులు హామీఇచ్చారు. కొత్త అనధికార తీర్మానాల్ని స్వీకరించడానికి కూడా ఆయన అంగీకరించారు.

కల్తీ పాల వ్యాపారస్తులకు జరిమానాలు

హైదరాబాద్, ఫిబ్ర 12

కల్తీపాలు అమ్మిన నేరానికి పాతరుపాకోట్ నివాసియగు శ్రీ బి. టూరు నరసిములు అను వ్యక్తికి నిటిమేజిస్ట్రేట్ రు- 75 జరిమానా విధించారు- అదేమొత్తం జరిమానా చిలుకూరుకు చెందిన శ్రీ గొల్లాంగాలయ్య అను నాతనికిమూడా కల్తీ పాల వ్యాపారానికిగాను విధించబడింది.

ఆర్. టి. సి. కి 65 లక్షలు తిరుపతిదేవస్థానం ఋణం

తిరుపతి, ఫిబ్రవరి 12

ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణాసంస్థకు 65 లక్షలు ఋణం ఇవ్వడానికి తిరుపతి దేవస్థానం ట్రస్టుబోర్డు నేడిక్కడ సమావేశమై నిర్ణయించింది.

ఈ ఋణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్యారంటీగా నిలిచింది. దీనికి 7 శాతం వడ్డీ ఉంటుంది-

శ్రీ వేంకటేశ్వరయూనివర్సిటీలో గృహ విజ్ఞాన శాస్త్రములో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు నిరవధికంగా యిన వాయిదాన్ని తిరిగి వేయడానికికూడా ట్రస్టు బోర్డు నిర్ణయించింది-

---

రాజస్థాన్ రైల్వే మండలం

జైపూర్, ఫిబ్రవరి 12

కొత్తరైల్వే మండలం ఏర్పాటు చేసినట్లయితే రాజస్థాన్ మండలం ఏర్పాటవుతుందని కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ జైపూర్ వ్యాపారోద్యోగి మండల్ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

రాజస్థాన్‌లో అభివృద్ధికి అనువైన సంపత్తి చాలా వున్నదనీ రాజస్థాన్ జాలువ (ప్రవంచములోనే పెద్ద కాలువ) ద్వారా అదనముగా నాలుగయిదు మిలియన్ ఎకరాల భూములకు నీరందే అవకాశం ఉందనీ శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

చందూర్‌లో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి

సమాచార మంత్రి శ్రీ గురుమూర్తి ప్రారంభోత్సవం

నల్గొండ, ఫిబ్రవరి 12

నల్గొండ జిల్లా చందూరులో గతవారంలో రాష్ట్రసమాచారమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి ప్రారంభోత్సవం జరిపారు- ప్రజలమధ్య వారధి వాణ్ణి పరిరక్షించి కార్యాలు పెంపొందడం ద్వారానే ఈనాడు దేశాభివృద్ధి సాధ్యమని ఆయన ప్రస్తావించారు-

యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. గోవర్ధన్ మంత్రికి స్వాగతమిచ్చారు-

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనరసింహారెడ్డి, మునుగోడుపంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి, నల్గొండ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ టి. వెంకట నారాయణ, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సుధాకరరెడ్డి కూడా ప్రసంగించారు-

---

వరంగల్లులో ప్రత్యేక పొదుపు ఉద్యమం

వరంగల్లు, ఫిబ్రవరి 12

ప్రత్యేక పొదుపుఉద్యమం ఇవ్వట సాగించబడింది. ఈసందర్భంలో జరిగిన సభకు మహబూబాబాదు రిజినల్ డివిజనల్ ఆఫీసరు శ్రీ రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

పెరోల్ సేవింగ్సు ద్వారా ఉద్యోగులుపొదుపుచేయటం అవసరమని తీర్మానించాలని శ్రీ రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు.

దేశ అభివృద్ధి కార్యక్రమాలకు సొమ్ముఅవసరమనీ ప్రజలంతా దేశభక్తితో పొదుపుచేసి ఈ కార్యక్రమాలకు తమ సొమ్ము వినియోగపడేట్లు చూడాలని అన్నారు.

రిజినల్ డివిజనల్ ఆఫీసు తహసీలు ఆఫీసు, పబ్లిక్ లైబ్రరీ కార్యాలయాల ఉద్యోగులందరూ పెరోల్ సేవింగ్ స్కీముకు తమ అంగీకారాన్ని తెలిపారు. క్యుములేటివుస్కీము డిపాజిట్ స్కీముకు కూడా వీరు అంగీకరించారు.

ఇంకు గెలిచి.....

యువ కాంగ్రెసు వ్యవహారాలపై శ్రీమతి ఇందిరకు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా సూచన

నెల్లూనగర్, ఫిబ్ర 11

ఉత్తర ప్రదేశ్‌లోని కాంగ్రెసు నందలి రెండు వర్గాల నాయకులయిన శ్రీ సి. బి. గుప్త, శ్రీ కమలాపతి త్రిపాఠి కలిసి వ్యవహరించేట్లు ఒక వారధి నిర్మించాలనీందిగా బిహార్ ప్రతినిధి శ్రీ ఎస్. ఎన్ మిశ్రా ప్రధాని శ్రీమతిఇందిరాగాంధిని నేడుకోరారు.

నిన్న శ్రీమతిఇందిరాగాంధిమాట్లాడుతూ జాతులమధ్య దేశాలమధ్య అవగాహనల వారధులు నిర్మించాలన్న విషయం ప్రస్తావించి ఆ వారధి నిర్మాణము తొలుత యు- పి- కాంగ్రెసు వర్గాలమధ్యనే సాగించాలనీందిగా ఈ ఉదయం విషయ నిర్ణయ సభలో శ్రీ మిశ్రా సూచన చేశారు- ఈ ప్రతిపాదనకు సభ్యులు కరతాళధ్వనులుచేశారు. ఇంతలో శ్రీ సి- బి- గుప్త సమావేశ మధ్యంలోకి వస్తుండడం చూసి మళ్ళీ కరతాళ ధ్వనులు తెలిపారు.

లెక్చరర్‌ను మోసగించిన ఇరువురి అరెస్టు

హైదరాబాదు, ఫిబ్ర 12

నర్సాపూర్‌లో ఒక లెక్చరర్‌ను మోసగించిరు. 9వేలు జాతీపనట్టి కలకత్తాకుచెందినఇద్దరువ్యక్తులను హైదరాబాదు సిఐడి పోలీసు అరెస్టు చేశారు.

ఈ ఇద్దరు మేర్లవ్యాపారము చేసే ఒక బూటకపు కంపెనీపేర నకిలీలలో ప్రకటనలుచేసి ఈ లెక్చరర్ వద్ద గలరు. 9వేలు విలువచేసే మేర్ల సర్టిఫికెట్లను తమ పేర వ్రాయించుకొనిరు. 5001 బోగస్ చెక్కు ఇచ్చారట. ఈఇద్దరు పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర బిహార్‌లలో ఇట్టి నేరాలనే చేశారట

బుధవారం యు.ఎస్. ఉపాధ్యక్షుని ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్ర 12

యునైటెడ్ స్టేట్స్ ఉపాధ్యక్షులు హంఫ్రీ బుధవారము భారత ప్రభుత్వముతో సంప్రదింపులకు ఢిల్లీవస్తున్నారు. ఫిబ్రవరి 19 వరకు వీరు ఢిల్లీలోఉంటారు ప్రధాని, విదేశ వ్యవహారాలమంత్రి, ఆహారమంత్రులను కలుస్తారు హంఫ్రీ భారతఆర్థిక ఆహార పరిస్థితిని పరిశీలిస్తారు. వియత్నాంసమస్యను భారతనాయకులతో చర్చిస్తారు

-o-o-

లక్పెట్టిపేట సబ్‌ఇన్స్‌పెక్టర్ అరెస్టు

రెండు వేల రూపాయల లంచం తీసుకుంటుండగా

హైదరాబాదు, ఫిబ్ర 12

ఆదిలాబాదుజిల్లా లక్పెట్టిపేట సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఆర్. నరసింహారెడ్డి డా॥ శ్రీమతి కమలా సోధి నుండి 2వేల రూపాయల లంచం గ్రహిస్తుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్నారు. తర్వాత వ్యక్తిగత పూచీకత్తుపై ఆ సబ్‌ఇన్స్‌పెక్టర్ని విడుదల చేశారు.

లక్పెట్టిపేటలో డా॥ కమలా సోధి భర్తపై క్రిమినల్ కేసు ఉన్నట్లు దాని విషయంలో ఈ లంచం సబ్‌ఇన్స్‌పెక్టర్ స్వీకరిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగుల డిమాండ్లు

పాలకవర్గం అంగీకరించినదని శ్రీ వెంకటస్వామి ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 11

ఉస్మానియా విశ్వవిద్యాలయపు బాల్గల తరగతి ఉద్యోగులతో హైదరాబాదు రవేల నాన్‌గజిటెడ్ ఉద్యోగుల డిమాండ్లను యూనివర్సిటీ అధికారులు దాదాపు అంగీకరించారని ఈ డిమాండ్లను ఆమోదించడంవల్ల 1963 నుండి చెల్లించాల్సిన జీతపు బకాయాలు వేతనాల హెచ్చింపు కరువుభత్యం కలుపుకొని అదనంగా రు. 9 లక్షలు ఖర్చుకాగలదని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి తెలిపారు.

నిన్న ఉద్యోగుల సంఘ ప్రతినిధులు వైస్ ఛాన్సలర్ డి. ఎస్. రెడ్డి రిజిస్ట్రార్ దేశ్‌పాండే ఇతర పాలకవర్గ సభ్యులను కలిశారు-

---

విషయ నిర్ణయ సభలో భాషా సమస్య చెలగాటం

నెల్లూనగర్, ఫిబ్ర 11

విషయ నిర్ణయ సభలో ఈవేళ భాషాసమస్య కాస్తచెలగాటమాడింది శ్రీ ఎస్-ఎన్- మిశ్రా ఆంగ్లంలో ప్రసంగం ప్రారంభించి సభ్యుల కోరికపై హిందీలో కొనసాగించారు. ఆయన కేరళ రాష్ట్రాల్ని గురించి చెబుతున్నప్పుడు కేరళ ప్రతినిధులు తమకేమీ అర్థంకావడంలేదని ఆక్షేపించగా మళ్ళీ ఇంగ్లీషులో మాట్లాడాల్సి వచ్చింది- శ్రీ కె-డి- మాలవీయ ఆహార మంత్రికి తెలియజేయడంకోసం ఇంగ్లీషులో మాట్లాడడం ప్రారంభించగా "హిందీ. హిందీ" అని నినాదాలు వినిపించాయి- కొందరు వెంటనే "ఇంగ్లీషు, ఇంగ్లీషు" అన్నారు- హిందీభాషణాన్ని అర్థంచేసుకోగలవని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు- ఫెడ్రిరైజర్ విధానాన్ని విమర్శిస్తూ శ్రీ మాలవీయ ఇంగ్లీషులో ప్రసంగించగా ఒకరులేచి "ఇది రాజస్థాన్ ప్రాంతం. హిందీలో మాట్లాడండి" అని ఆక్షేపించారు-

సాయంత్రం శ్రీ సి. సుబ్రహ్మణ్యం చర్చకు జవాబిస్తూ ఆంగ్లంలో జవాబిస్తుండగా "హిందీలో మాట్లాడాలి" అంటూ నినాదాలుజరిగాయి. చివరకు తరకు హిందీలో ప్రసంగించడంరాదని చెప్పి క్షమాపణకోరి శ్రీ సుబ్రహ్మణ్యం ఆంగ్లంలో ప్రసంగం కొనసాగించారు.

నగర మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌పై చర్చ

హైదరాబాదు, ఫిబ్రవరి 11

నగర మునిసిపల్ కార్పొరేషను బడ్జెట్‌పై నిన్నకూడా చర్చను కొనసాగించింది.

బడ్జెటులో ప్రజల పేదలు లేదని పౌరులపై పన్నులను కల్పించలేదని సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ దేవేందరపురి గోస్వామిఅన్నారు ఈ సంవత్సరం ప్రత్యేకపన్నులు విధించబడలేదని కాంగ్రెసు సభ్యులు చెప్పారు కాని ఆస్తిపన్ను ఐదునూరు పర్సెంటు పెంచబడిన సంగతిని విస్మరించ రాదని వీరు అన్నారు. రాజకీయ ఆదరణ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెసుపార్టీ వారు ప్రత్యేకపన్నుల విధించలేదని కూడా వీరు చెప్పారు.

నిజాం నవాబు పాలకు మూడు లక్షల రూపాయలు మాత్రమే ప్రభుత్వం పన్ను చెల్లిస్తున్నారనీ, స్టాండింగ్ కమిటీ ఆదాయాల ప్రకారం వారు 45 లక్షలపన్ను చెల్లించవలసి వుంటుందని శ్రీ గోస్వామి అన్నారు. అక్రమాలు పన్ను తొలగించటం అవివేకమని వీరన్నారు.

వృత్తిపన్ను చాలామంచిదనీ, కాని దాన్ని సమూలు చేయటంలో కార్పొరేషన్ చాలా ఆశగిడ్డను ప్రదర్శిస్తున్నదనీ శ్రీ గోస్వామి విమర్శించారు.

కార్పొరేషను ఆదాయాల్ని పెంచుటకు, పెద్ద పరిశ్రమల యజమానుల మీద పన్ను వేయాలని వీరు సూచించారు. యీ సందర్భములో కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ కలుగజేసుకొని ఈసూచన యిప్పుడు పరిశీలనలో ఉన్నట్లు చెప్పారు.

బజారా హాళ్ళలో రెండు బంగళాలకు ప్రయివేటుకన్వెక్షన్ ఇచ్చుటకు 2.72 లక్షల రూపాయలు ఖర్చు చేయటం అనుచితం అన్నారు.

కార్పొరేషను కార్యాలయములో అవినీతి అంచనాంతరం విపరీతముగా వ్యాపించినదనీ, రిజిస్ట్రేషను సంస్థను రాపొందించి దానిని అంతము చేయాలని వీరు సూచించారు.

ఇంతకు పూర్వము ప్రసంగించిన స్వతంత్రసభ్యులు శ్రీ రాజయ్య కార నారాయణ నగర పరిసర ప్రాంతాలను కార్పొరేషనులో చేర్చాలని సూచించారు.

జంటనగరాల మునిసిపల్ పాలన కలపటంచేత, నిజాంబాదులో అభివృద్ధినకలు కుంటుండ్డాయని స్వతంత్ర సభ్యులు శ్రీ నరసింహారావు ఫిర్యాదు చేశారు.

గౌరవ ప్రతిష్ఠలకు భంగం లేకుండా వియత్నాంలో సత్వరశాంతి

సాధనే అధ్యక్షులు జాన్సన్ లక్ష్యమని గోలుబెర్గు వివరణ

వాషింగ్టన్, ఫిబ్ర 11

వియత్నాంలో ఉభయ పక్షాలూ వైరుధ్యాలను తగ్గించుకొనుటకు అవకాశ మున్నదని అమెరికా అధ్యక్షులు జాన్సన్ అభిప్రాయ పడుతున్నట్లు వారితో సంప్రదింపులు జరిపి వచ్చిన తనే, విశ్వరాజ్య సమితిలో అమెరికా రాయబారి ఆర్థర్ గోల్డుబెర్గు అన్నారు.

గోల్డుబెర్గు, అధ్యక్షుడు జాన్సన్ నిన్న రెండు గంటల పాటు చర్చించారు. చర్చల అనంతరము గోల్డుబెర్గు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ వియత్నాంనుండి తాము గెటవేయబడమనీ, ఇందు కవసరమయిన బలాలను వియత్నాంలో ఉంచుతామనీ అన్నారు.

వియత్నాం సమస్యను శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కరించే మార్గాన్వేషణకు అధ్యక్షులు జాన్సన్ నిన్న వైట్ హౌస్‌లో తమ ప్రధాన సలహాదారులతో చర్చించారు.

గౌరవప్రతిష్ఠలకు భంగం లేకుండా సత్వరం శాంతిని సాధించుటే అమెరికా అధ్యక్షుని ఆశయమని గోల్డుబెర్గు అన్నారు.

కొన్ని వరతులకు లోబడి గాని, జెనీవా ఒప్పందం ప్రకారంగాని, వెంటనే సంప్రదింపులు జరుగాలని అధ్యక్షులు జాన్సన్ అభిప్రాయ పడుతున్నట్లు వీరుతెల్పారు.

బ్లాక్‌పూల్ అంతర్జాతీయ ప్రదర్శనలో ఇండియాలో తయారైన వస్తువులు

బ్లాక్‌పూల్ (ఇంగ్లండ్) ఫిబ్ర 12

బ్లాక్‌పూల్‌లో జనవరి 31నుంచి ఫిబ్రవరి 5వరకూ జరిగిన ఆటవస్తువుల 17వ అంతర్జాతీయ ప్రదర్శనలో ఇండియాలో తయారైన బహుమతి వస్తువులను చూపించారు. ఇండియా తదితర దేశాలలో తయారైన గాజు సామానులూ, నగలూ, గడియారాలవంటి వస్తువులు వీటిలో ఉన్నాయి. 1,200మంది వ్యాపారస్తులు తయారు చేయించిన వస్తువులు ప్రదర్శనకు వచ్చినవి.

మంగళవారం నాడు కచ్ ట్రిబ్యూనల్ సమావేశం

న్యూయార్క్, ఫిబ్రవరి 12

భారత-పాకిస్తాన్‌ల మధ్య ఉద్భవించిన కచ్ వివాద పరిష్కారానికి నియమించబడిన మధ్యవర్తుల ట్రిబ్యూనల్ వచ్చే మంగళవారము జి నీవా లో సమావేశమవుతుందని అధికార రీత్యా ప్రకటించబడింది.

ఈమధ్యవర్తి సంఘానికి స్వీడన్‌కు చెందిన న్యాయమూర్తి గున్నర్ కార్లర్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు- వీరితో బ్రెజిల్ రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నియమించారు- మధ్యవర్తి సంఘములోని మిగిలిన ఇద్దరు సభ్యులలో ఒకరు యుగోస్లావియాకు చెందిన అతెస్ చెల్లర్, మరొకరు ఇరాన్‌కు చెందిన నాజరుల్లా ఎంటజామ్- ఉభయ దేశాల అంగీకారముపైనే అధ్యక్షుని ఉథాంట్ నియమించారు-

మిగిలిన ఇద్దరు సభ్యులలో చెల్లరు భారత దేశము, నాజరుల్లాను పాకిస్తాన్ ఎన్నుకున్నాయి-

మధ్యవర్తి సంఘ సమావేశాలు ఆరు నెలలమేడి సంవత్సర కాలము వరకూ జరుగవచ్చని తెలియవచ్చింది-

కచ్ ఉప్పుదము ప్రదేశము సుమారు వర్షి సంఘ తీర్పును ఉభయ పక్షాలూ విధిమీద అంగీకరించవలసి ఉంటుంది-

తీర్పులో సమావేశ ఏర్పాట్లను బట్టి రాజ్యసమితి చెప్తున్నప్పటికీ ఆ సంస్థ ఆధ్వర్యాన యీ సమావేశము జరగటములేదు; ఖర్చును సమితిగాని భారత-పాకిస్తాన్ దేశాలు భరించవలసి ఉంటుంది.

భారత దేశ విశేష సందర్భము వివాద పరిష్కార సమూహంలో పని లోనే మ్యాపు మీద కచ్ ప్రాంతపు దేశాలు-

నిజామాబాద్‌లో పారిశ్రామిక ప్రదర్శనం

ఈనెల 16వ ముఖ్యమంత్రి పాల్గొంటారు

(గోలకొండపత్రిక ప్రత్యేక విలేఖరి)
నిజామాబాద్, ఫిబ్రవరి 12

నిజామాబాద్ పట్టణములో ఈ నెల 16వ తేదీన ఏర్పాటు 18వరకు పారిశ్రామిక ప్రదర్శనము జరుగుచున్నది. ప్రారంభ రమణీయ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేలకొద్దీ జనులు ఈ ప్రదర్శనలో పాల్గొనవచ్చు. ప్రదర్శన కమిటి కన్వీనర్ శ్రీ నాగభూషణ్ రావు అన్నారు. దేవాదాయ శాఖ వారు హైదరాబాదు ప్రదర్శనలో ఉంచిన స్టాల్‌నూ ఏర్పాటుచుండవచ్చారు ప్రదర్శన ఈనెల 15వ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు.

నిజాంపేట్ పట్టణములో ఈ నెల 16వ తేదీన ఏర్పాటు 18వరకు పారిశ్రామిక ప్రదర్శనము జరుగుచున్నది. స్టాల్స్ రమణీయ దృశ్యములతో నిర్మాణం చేశారు. వేలకొద్దీ జనులు ఈ ప్రదర్శనలో పాల్గొనవచ్చు. ప్రదర్శన కమిటి కన్వీనర్ శ్రీ నాగభూషణ్ రావు అన్నారు. దేవాదాయ శాఖ వారు హైదరాబాదు ప్రదర్శనలో ఉంచిన స్టాల్‌నూ ఏర్పాటుచుండవచ్చారు ప్రదర్శన ఈనెల 15వ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు.

నిజాంపేట్ పట్టణములో ఈ నెల 16వ తేదీన ఏర్పాటు 18వరకు పారిశ్రామిక ప్రదర్శనము జరుగుచున్నది. స్టాల్స్ రమణీయ దృశ్యములతో నిర్మాణం చేశారు. వేలకొద్దీ జనులు ఈ ప్రదర్శనలో పాల్గొనవచ్చు. ప్రదర్శన కమిటి కన్వీనర్ శ్రీ నాగభూషణ్ రావు అన్నారు. దేవాదాయ శాఖ వారు హైదరాబాదు ప్రదర్శనలో ఉంచిన స్టాల్‌నూ ఏర్పాటుచుండవచ్చారు ప్రదర్శన ఈనెల 15వ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు.

NOTICE

My client Sri Chanda Yadagiri resident of Jangaon has entered into an agreement to purchase House No. 1-6-16 and 1-6-16A situated at Jangaon from Sri Mohd Abdul Hameed S/o Mohd Ali resident of Jangaon city.

In pursuance of the said agreement my client has paid the earnest money to his vender.

If any person has got any title, right or interest, in the above property is hereby required to see the undersigned with relevant documents within fifteen days from the date of this publication, else after expiry of the date, sale deed will be registered and no objections will be entertained thereafter.

Banda Sri Hari, B. A. LL. B.
Advocate,
Jangaon.

గొప్ప వేలం అమ్మకం

శ్రీ॥ షేఖ్ హాజి అబ్దుల్‌కరీమ్ యొక్క మాత్రసంబంధమైన విభాగపు ఆస్తి, సికింద్రాబాద్ మహాంకాళివీధిలో వెండిబంగారంబజారుకు వెళ్ళే సిమెంటు రోడ్ పైన వ్యాపార కీలక ప్రదేశములో గల దానిని ఇ. ఎస్. నెం. 29 ఆఫ్ 1962 లో వారసుల అనుమతితోను 28-12-65 తేదీన జరిగిన రాజీపరిష్కారముతోను రెండంతస్తుల మరియు సినిమాహాళ్లు రెండు నెం. 8-4-4&5, మరియు ఒక రెండంతస్తుల పక్కా సినిమాహాళ్లు నెం. 1-6-96కు సికింద్రాబాద్ ఇనరల్ బజారులో 14-2-66 సోమవారం ఉ॥ 10-30 కు బహిరంగ వేలం ద్వారా అమ్మబడును పైన పేర్కొన్న మళ్లీలన్నియు జీవితావసరములైన సౌకర్యములు కలిగి

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

13—2—1966 ఆదివారము

నిరంతరంగా సాగుతున్న కృషి:-

సమాజికా సంద్వారా ఉజ్జ్వలభవిష్యత్తు

దేశంలో సాంఘిక, ఆర్థికపురోభివృద్ధి సాధనలో, గ్రామాభివృద్ధి కృషిపట్ల దృక్పథాన్ని తీర్చిదిద్దడం సమాజికాభివృద్ధి కార్యక్రమంయొక్క ప్రధాన లక్ష్యం. స్థానిక ప్రజలలో చొరవనూ, సమిష్టి కృషినీ ప్రోత్సహించి, సమన్వితమైన, సమగ్రమైన దృక్పథాన్ని ప్రజలకు అలవరచడమే ఈ కార్యక్రమం ధ్యేయం. గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను, ఇతర శాఖలతో అనుబంధించకుండా, వేరుచేసే గ్రామీణజీవితాన్ని శాశ్వతంగా మెరుగు పరచడం సాధ్యం కాదని అధికారోపరోత్పత్తి విచారసంఘం సిఫార్సు చేసింది.

దేశములో సమాజికాభివృద్ధి కార్యక్రమం పుట్టుక, దాని పరిణామాలను సమీక్షించడము ఉచితము. గ్రామ పునర్నిర్మాణ కృషికి, జాతీయ విస్తరణ శాఖను ప్రాతిపదికగానూ, సమాజికాభివృద్ధి కార్యక్రమాన్ని విధానంగానూ తీసుకొని పంచవర్ష ప్రణాళిక కాలంలోనే నిర్వర్తించబడింది. ఈ సిద్ధాంతాన్ని దేశములో హెచ్చు ప్రాంతములో అమలు జరపాలని ద్వితీయ ప్రణాళికలో నిర్వర్తించబడింది. పంచాయతీరాజ్య పథకం కూడ అప్పుడే ఆవిర్భవించింది. పంచాయతీ రాజ్య సంస్థలను పటిష్టం చేసి, వాటిని అభివృద్ధి చేయడమే తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రధాన కార్యక్రమం అయింది. అప్పుడే ప్రతి ప్రాంతంలోనూ, గరిష్టస్థాయిలో అభివృద్ధిని సాధించడం సాధ్యం కాగలదు. ఈ అంశాన్ని గుర్తించే, గ్రామాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అన్ని సంస్థలూ సమన్వయ పరచి నిర్వహిస్తున్నారు. చతుర్థ పంచవర్ష ప్రణాళిక వివరణపత్రంలో గ్రామాభివృద్ధికి ఈ కింది చర్యలు పేర్కొనబడినాయి. జిల్లా, బ్లాకు, గ్రామ స్థాయిలో సమాజికాభివృద్ధి కార్యక్రమాన్ని ప్లానింగుతూ సమన్వితపరచడం. ప్రణాళికా బద్ధమయిన పురోభివృద్ధి కృషిలోగురుతర కార్యక్రమాలను నిర్వహించడానికి పంచాయతీరాజ్య సంస్థలను సిద్ధంచేయడము. గ్రామ పంచాయతీలలో అంగబలాన్నీ ఇతర సాధన సంపత్తినీ సమీకరించడం. గ్రామ ప్రజలకు కనీస సౌకర్యాల కల్పన, సమాజంలోని పేదవర్గముల వారికి సహాయపడడం.

సమాజికాభివృద్ధి కార్యక్రమం పాత్ర

సమాజికాభివృద్ధి కార్యక్రమ ఫలితాలను మదింపుచేసి దాని ప్రాతను నిర్ణయించడానికి దాని నిర్వహణ పద్ధతిని దృష్టిలో పెట్టుకోవాలి. గ్రామ ప్రజలకు అందుబాటులోఉండే సమగ్రమైన విస్తరణ ఉద్యోగుల్ను పట్టు వివిధ రంగాలలో నిష్ణాతులయిన కొద్దిమంది ప్రజలు, ఉంటే గ్రామ ప్రజలలో ఎక్కువ మందికి ఈ కార్యక్రమ లక్ష్యాలను విశదీకరించి కార్యోన్ముఖులను చేయడానికి వీలవుతుంది. ఈ కొద్దిమంది విస్తరణ శాఖ కార్యకర్తలే గ్రామ ప్రజలలో కొత్త మార్పులు తీసుకురాగలిగారు. మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు, అధునికవ్యవసాయ విధానాల ప్రయోజనాలను రైతులు గుర్తించేందుకు సమాజికాభివృద్ధి శాఖ ప్రశంసనీయంగా తోడ్పడింది. మేలురకం విత్తనాలనూ రసాయనిక ఎరువులనూ రైతులు హెచ్చుమొత్తంలో వాడడమే ఇందుకు కారణం.

1952-53 లో ఒక్కొక్క బ్లాకుకు 407 క్వింటాళ్ళ మేలురకం విత్తనాలు పంపిణీ కాగా 1964-65 లో ఈ సంఖ్య 978 క్వింటాళ్ళకు పెరిగింది. రసాయనిక ఎరువుల పంపిణీ మరీ ఎక్కువైంది. సమాజికాభివృద్ధి కార్యక్రమం అమలు ప్రారంభమయిన తర్వాత ఒక ఏడాదికి 18.5 టన్నులున్న ఈ ఎరువులు పంపిణీ కాగా 1964-65 నాటికి దీనిసంఖ్య 4458 క్వింటాళ్ళకు పెరిగింది. రసాయనిక ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం కాదు ఈనాటి ప్రశ్న. తగినన్ని రసాయనికఎరువులను పంపిణీచేయడం. వ్యవసాయ విజ్ఞానం, సాంకేతిక ప్రక్రియలు, భౌతికశాస్త్రాలూ, వ్యవసాయాభివృద్ధికి మెట్లతో ముఖ్యం. వాటి ప్రాశస్త్యాన్నాయంగా రైతులకు యేమీ లేవు. భవిష్యత్ అభివృద్ధికి సమీక్ష 1960-61 నుంచి 1975-76 అన్న శీర్షికతో, ప్రణాళికా సంఘం కాలూకు పరిశీలన సంఘం నివేదికలో యిలావుంది. "ప్రభుత్వ పెట్టుబడుల ఫలితంగా సిద్ధంచేసిన ఇతరులను రైతులలో అధికసంఖ్యాకులు వాడుకునేటట్లు చేయడమే ప్రధాన లక్ష్యం.

వారికి సంబంధించిన విధానాలను కూడ మెరుగుపరచాలి. "సమాజికాభివృద్ధి కార్యక్రమ నిర్వహణశాఖ చరమ లక్ష్యంయిదే. సాంఘిక వ్యవసాయ పద్ధతులు అమలులో వున్న ప్రాంతాల అనుభవాల దృష్ట్యా, సప్లయిలు, అజ్ఞాయిషీ సక్రమంగా వుంటే, సమాజికాభివృద్ధి శాఖ అత్యద్భుతమయిన ఫలితాలను సాధించగలుగుతుంది.

అంతేకాదు, ఈ కార్యక్రమము యితర రంగాలలో కూడ, అంటేఆరోగ్యము, విద్య, రాకపోకలసౌకర్యాలు మొదలయిన వాటిలో కూడ అద్భుత ఫలితాలను సాధించగలిగింది, నాలుగు వేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాపనద్వారా గ్రామ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు విస్తరించవచ్చు. 1950-51 నుంచి 1960-61 వరకూ గ్రామ ఆరోగ్య కార్యకర్తలసంఖ్య నూట ఏభయివంతు పెరిగింది. గ్రామాలలో పారిశుద్ధ్య సౌకర్యాలకల్పనకు ఈ శాఖ కృషి చేయడంమరొకటి మంచినీటిబావులను హెచ్చు మొత్తములో నిర్మించడము మూడవవిజయం. 1964మార్చివరకూ [illegible] మొత్తం పొదవు గల రోడ్లను సమాజికాభివృద్ధి శాఖలు నిర్మించాయి. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులసంఖ్య 1950-51లో 191 లక్షలుకాగా 1965-66లో 512లక్షలకు పెరిగింది. మాధ్యమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 1950-51లో 31 లక్షలుకాగా 1965-66లో 103లక్షలు. కొలి, ప్రణాళిక ప్రారంభంలో ప్రాథమిక పాఠశాలాధ్యాపకులసంఖ్య 5.4లక్షలకాగా తృతీయ ప్రణాళికాంతానికి వారిసంఖ్య 12 లక్షలు కాగలదు.

ప్రాతిపదిక లక్ష్యం

బ్లాకు సంస్థలూ, ఆయా ప్రభుత్వ శాఖలూ సాగించిన కృషి ఫలితాలే యివి. తరువాతి కార్యక్రమాలను ప్రధాన నిర్వహణశాఖలే చేపట్టి కొనసాగించాలి. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి, తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలన్న కోరికను సమాజ వికాస సంస్థే ప్రజలలో జనింపచేసింది.

ప్రణాళికా లక్ష్యంగా దేశాభివృద్ధి కృషిని నిర్వహించాలన్న అవసరాన్ని గురించి ప్రజలకు ప్రబోధించడమేగాక, చట్టబద్ధంగా కొత్త స్థానిక పాలక సంస్థలను ఏర్పాటు చేసేందుకూ, యిదివరకే నెలకొల్పబడిన సంస్థలు పటిష్టంగా పనిచేసేందుకు సమాజ వికాస కార్యక్రమ వ్యవస్థ దోహదంచేసింది.

జాతీయాభ్యుదయ కృషిలో నాల్గు ప్రాథమిక లక్ష్యాలను సాధించే కార్యక్రమాన్ని పంచాయతీ రాజ్య సంస్థలకూ, బహుళార్థ సాధక ప్రాతినిధ్య సంస్థలకూ అప్పగించబడింది. అలక్ష్యాలివి. 1. వ్యవసాయోత్పత్తిని పెంపొందించడం. 2 గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపరచడం, 3. గ్రామీణులకు ఉపాధి సౌకర్యాలను పెంపొందించడం, 4. గ్రామీణుల జీవనస్థాయిని అభివృద్ధి పరచటము.

ఈ లక్ష్యాల సాధనకు బ్లాకుస్థాయిలో తగినంతమంది సిబ్బంది అవసరం. సమాజ వికాస కార్యక్రమాల మొదటి దశకు కేటాయించిన మొత్తము రు 12లక్షల లోనూ బ్లాకు సిబ్బందిపై ఖర్చు రూ. 8 15లక్షలు. అంటే నూరిటబావాలు 25 పథకాలు వివిధ కార్యక్రమాల నిర్వహణకు లభ్యమయ్యే మొత్తము రూ. 8 85 లక్షలలోనూ అధిక భాగం అంటే రూ. [illegible]లక్షలు వ్యవసాయ కార్యక్రమాలకే. ఇందులో రూ. 8 లక్షలు సేద్యపునీటి సౌకర్యాల కల్పనకు వినియోగించబడుతుంది. ప్రణాళికా కార్యక్రమాలను రూపొందించి, అభివృద్ధి కృషి సాగించేందుకు బ్లాకును యూనిటుగా పరిగణిస్తున్నారు. బ్లాకుసంస్థల ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చు మొత్తాలను కుటాయిస్తున్నాయి. ఉదాహరణకు మహారాష్ట్రములో పాలుకు బ్లాకుకు రు. 9 లక్షలవరకూ నిధులు కేటాయించబడుతున్నాయి. మద్రాసు రాష్ట్రాలలో ఆ మొత్తము రూ 7 లక్షలు. ఆంధ్రప్రదేశ్‌లో అయిదారు లక్షల రూపాయలు ఇలా బ్లాకులకు లాంఛనముగా సొమ్ము కేటాయించబడకుండా ఉన్న రాష్ట్రాలలో సైతము, వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు బ్లాకు నిబ్బంది ద్వారానే నిర్వహించబడుతున్నాయి.

వివిధ పాలక శాఖలను సంక్షేమశాఖలుగా సమాజవికాస కార్యక్రమవ్యవస్థ మార్చిందని స్వర్గీయ శ్రీ వి.టి.కృష్ణమాచారి అన్నారు. బ్లాకు అభివృద్ధి అధికారి, సాంఘిక విద్యావ్యవహారాల ఉద్యోగి పదవులను తప్ప తక్కిన పదవులను సమాజ వికాస కార్యక్రమవ్యవస్థ సృష్టించలేదు. జాతీయ విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి పూర్వం నుంచీ కూడా కాలూకాస్థాయిలో వ్యవసాయం, చిన్నతరహాపరిశ్రమలు, పశుపోషణ, సహకారము- యీ శాఖల అధికారులు పనిచేస్తూ వున్నారు. ఈ శాఖలు కాలూకా స్థాయిలో మరింత పటిష్టంగా పనిచేసేందుకు జాతీయవిస్తరణ కార్యక్రమ సన్నద్ధత దోహదంచేసింది. ఈవివిధ శాఖల కార్యక్రమాల మధ్య బ్లాకు అభివృద్ధి అధికార సమన్వయము సాధిస్తున్నారు అభివృద్ధి కృషికి చాలా సంతగా చేయూత నిచ్చేటట్లు గ్రామీణ ప్రజలకు ప్రబోధం చేసి, గ్రామ సీమలలో తగు వాతావరణము కల్పించడం. బ్లాకు స్థాయిలో సాంఘిక విద్యా వ్యవహారోద్యోగి విధి, క్రమేణా, యీ అధికారికి చాలా రాష్ట్రాలలోమరికొన్ని విధులనుకూడా అప్పగించడంవల్ల సొమ్ము అదా కాదు. వారు తిరిగి తమ తమ శాఖలకు వెళ్ళిపోతారు. అక్కడ నిబ్బంది మరింత హెచ్చుతుంది. పైగా, గ్రామ శాఖ వృద్ధి కృషి సమన్వితంగానూ, సమర్థవంతంగానూ కొనసాగేందుకు దోహదం చేస్తూన్న యీ నిబ్బందిని తీసివేయడం వల్ల, అభివృద్ధి కృషి కుంటుపడుతుంది. పంచాయతీరాజ్య సంస్థలను ఏర్పాటుచేయడం, విస్తరణ కార్యక్రమ నిబ్బందిని తమ ఆధ్వర్యములో వుంచడంలో సమాజవికాసకార్యక్రమవ్యవస్థ ప్రాముఖ్యం పెరిగింది.

గ్రామ సీమల అభ్యుదయ సాధనకు సమాజ వికాస కార్యక్రమాలను చేపట్టడం ప్రభుత్వం తీసుకున్న వివేకవంతమైన చర్య. ఎంతో ప్రాముఖ్యంగల చర్య. సాంఘిక, ఆర్థిక రంగాలలో ప్రగతి సాధించాలనే కోరికనూ, అందుకు తగు ఉత్సాహాన్నీ యీ సంస్థ ప్రజలలో కలిగించింది. గ్రామీణ ప్రజాస్వామ్య స్థాపనకు సమాజ వికాస కృషి దోహదం చేసింది. మన దేశములో సమాజ వికాస కార్యక్రమాలు సాధిస్తున్న ఫలితాలను ప్రపంచ దేశాలన్నీ గమనిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాగుతున్న సమాజ వికాస కృషి ఆదర్శప్రాయమయింది.



ఘటకేశ్వర్ సమీపాన కీసరగుట్టపై వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామివారి దివ్యసన్నిధిలో లోకకల్యాణార్థం రుద్రయాగ మహోత్సవము ఫిబ్రవరి 14 నుండి 17 వ తేదీవరకు జరుగుతుంది. ప్రతిదినం నిత్యవిధి పూజాదికాలు రాత్రిపూట హరికథా కాలక్షేపాలు కలవు 17వ తేదీ నుండి 21 వరకు రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కూడా జరుగుతాయి.

కథానిక:

ఖద్దరు శాల్వా

సాయంకాలం అయిదు గంటలయింది. చిదంబరంగారు సాయంకాలం బయటకు బయలుదేరే వేళ అయింది, చదువుతున్న వేదాంతం గ్రంథంలో పేజీ గుర్తు పెట్టుకొని దానిని మడచి పడక కుర్చీలోంచి లేచాడు. అయిదు నిమిషాలలో ముఖప్రక్షాళన ముగించుకొని పైమీద ఖండువా వేసుకొని బయలుదేరాడు, తనగది గుమ్మంలోకి వచ్చేటప్పటికి వంటకను పిరయ్యపచ్చడి రుబ్బుతున్నాడు. చిదంబరం గారు ఉండేది ఆ ఇంటి "అవుట్ హౌస్" అందులో మూడే మూడు గదులు ఉన్నాయి, ఒకటి చిదంబరం గారి గది. ఇంకొకటి వంటగది. మూడవది సామానుల గది. అందులోనే వంటకను పరుంటాడు. ఆ ఇంటిలో ఉండేది ఇద్దరే ఇద్దరు వ్యక్తులు.

రాష్ట్రములో పాలుకు బ్లాకుకు రు. 9 లక్షలవరకూ నిధులు కేటాయించబడుతున్నాయి. మద్రాసు రాష్ట్రాలలో ఆ మొత్తము రూ 7 లక్షలు. ఆంధ్రప్రదేశ్‌లో అయిదారు లక్షల రూపాయలు ఇలా బ్లాకులకు లాంఛనముగా సొమ్ము కేటాయించబడకుండా ఉన్న రాష్ట్రాలలో సైతము, వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు బ్లాకు నిబ్బంది ద్వారానే నిర్వహించబడుతున్నాయి.

వివిధ పాలక శాఖలను సంక్షేమశాఖలుగా సమాజవికాస కార్యక్రమవ్యవస్థ మార్చిందని స్వర్గీయ శ్రీ వి.టి.కృష్ణమాచారి అన్నారు. బ్లాకు అభివృద్ధి అధికారి, సాంఘిక విద్యావ్యవహారోద్యోగి పదవులను తప్ప తక్కిన పదవులను సమాజ వికాస కార్యక్రమవ్యవస్థ సృష్టించలేదు. జాతీయ విస్తరణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి పూర్వం నుంచీ కూడా కాలూకాస్థాయిలో వ్యవసాయం, చిన్నతరహాపరిశ్రమలు, పశుపోషణ, సహకారము- యీ శాఖల అధికారులు పనిచేస్తూ వున్నారు. ఈ శాఖలు కాలూకా స్థాయిలో మరింత పటిష్టంగా పనిచేసేందుకు జాతీయవిస్తరణ కార్యక్రమ సన్నద్ధత దోహదంచేసింది. ఈవివిధ శాఖల కార్యక్రమాల మధ్య బ్లాకు అభివృద్ధి అధికార సమన్వయము సాధిస్తున్నారు అభివృద్ధి కృషికి చాలా సంతగా చేయూత నిచ్చేటట్లు గ్రామీణ ప్రజలకు ప్రబోధం చేసి, గ్రామ సీమలలో తగు వాతావరణము కల్పించడం. బ్లాకు స్థాయిలో సాంఘిక విద్యా వ్యవహారోద్యోగి విధి, క్రమేణా, యీ అధికారికి చాలా రాష్ట్రాలలోమరికొన్ని విధులనుకూడా అప్పగించడంవల్ల సొమ్ము అదా కాదు. వారు తిరిగి తమ తమ శాఖలకు వెళ్ళిపోతారు. అక్కడ నిబ్బంది మరింత హెచ్చుతుంది. పైగా, గ్రామ శాఖ వృద్ధి కృషి సమన్వితంగానూ, సమర్థవంతంగానూ కొనసాగేందుకు దోహదం చేస్తూన్న యీ నిబ్బందిని తీసివేయడం వల్ల, అభివృద్ధి కృషి కుంటుపడుతుంది. పంచాయతీరాజ్య సంస్థలను ఏర్పాటుచేయడం, విస్తరణ కార్యక్రమ నిబ్బందిని తమ ఆధ్వర్యములో వుంచడంలో సమాజవికాసకార్యక్రమవ్యవస్థ ప్రాముఖ్యం పెరిగింది.

గ్రామ సీమల అభ్యుదయ సాధనకు సమాజ వికాస కార్యక్రమాలను చేపట్టడం ప్రభుత్వం తీసుకున్న వివేకవంతమైన చర్య. ఎంతో ప్రాముఖ్యంగల చర్య. సాంఘిక, ఆర్థిక రంగాలలో ప్రగతి సాధించాలనే కోరికనూ, అందుకు తగు ఉత్సాహాన్నీ యీ సంస్థ ప్రజలలో కలిగించింది. గ్రామీణ ప్రజాస్వామ్య స్థాపనకు సమాజ వికాస కృషి దోహదం చేసింది. మన దేశములో సమాజ వికాస కార్యక్రమాలు సాధిస్తున్న ఫలితాలను ప్రపంచ దేశాలన్నీ గమనిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాగుతున్న సమాజ వికాస కృషి ఆదర్శప్రాయమయింది.

శ్రీ ఆర్.యస్. శర్మ

చిదంబరంగారు మెయిన్ బంగాళా వంక చూచారు అద్దెకున్నవారి నౌకరు పూల మొక్కలకు నీళ్లు పోస్తున్నాడు. ఆయన మెయిన్‌రోడ్డు వెంబడినడిచి లైబ్రరీ చేరుకున్నారు దినపత్రికలన్నీ ముక్కు చెక్కలుగా అందరి చేతులలో మూతలోపుటా ఉన్నాయి. మర్నాటి రిపబ్లిక్ దినోత్సవపు ఏర్పాట్లకు హడావుడిగా లైబ్రేరియన్ తిరుగుతున్నాడు. ఇద్దరు యువకులు పత్రికలో పడిన ఒక ప్రకటన అర్థతాత్పర్యం గూర్చి ఆ సీటు పట్టుకు వాదించుకుంటున్నారు. "అదిల్లావడేసి ఆ చర్చేదో జరుపుకో కూడదూ?" అని మనస్సులో వినుక్కున్నాడు చిదంబరం గారు. రోజూ తాను వెనుకటిరోజులలో లాగా పత్రిక తెప్పించుకో కూడదూ అనే ఆలోచన ఆయన మెదడులో మెదిలింది. అప్పుడు తానున్న పరిస్థితిలో అదిసాధ్యపడే విషయం కాదని వెంటనే మనస్సు హెచ్చరించింది.

చిదంబరంగారు లేచారు కాస్త దూరం నడవనన్నా నడుద్దామని, ఊరుబయటికి పోయేరోడ్డు వంకకు మళ్ళారు. రోడ్డు ప్రశాంతముగా ఉంది. ఇందాక లైబ్రరీలో చూచిన రిపబ్లిక్ దినోత్సవం ఏర్పాట్లవంకకు ఆయనదృష్టి పోయింది. తన చేతి మీదుగా ఎన్ని ఉత్సవాలు సభలు జరిపించలేదు. పంచమజార్జి చక్రవర్తి రజతోత్సవం 1936 లో జిల్లా అంతటిలోనూ ఈఊళ్ళోనే ఎక్కువగా జరిగాయి. అప్పటిలో పరకొండు ఏండ్లలో స్వరాజ్యం వస్తుందని ఎవరికి తెలుసు? అందాకా ఎందుకు, ఈ లైబ్రరీ ప్రారంభోత్సవము తన అధ్యక్షతన కాదూ అప్పటి డిప్యూటీ కలెక్టరు నల్లతంబి పిళ్ళై చేసింది? పిళ్ళై తనంటే ప్రాణమిచ్చేవాడు. తనిప్పుడు బ్రతికిఉన్న మాటే ఎవరికీ అక్కరలేదు. తనను పలకరించే వారే అరుదు.

ఈవిధంగా ఆలోచించుకొంటూ చిదంబరంగారు వెనుకకు మళ్ళారు. గతకాలపు జీవితమంతా లోకలోకాలే ఆయన మనోవీధిలో మెదుల్తున్నాయి, ఒకనాడు ఊళ్ళో తన మాట సుగ్రీవాజ్ఞ. ఊళ్ళో ఏ కొత్త పని మొదలెట్టినా, ఏ సంస్థ నిర్వహించ వలసి వచ్చినా తనసహాయ సహకారాలు కోరేవాళ్ళే, ఆఫీసర్లందరికీ తాను తలలో నాలుక. తన సిఫార్సుల కోసం యెంత మంది కాళ్ళావేళ్ళ పడలేదు గనుక?

ఇంకటిలోనే వచ్చింది ప్రపంచ యుద్ధం. యుద్ధంవలన ఆర్థికలాభం తన రాజభక్తి నిరూపించుకొనే అవకాశం తద్వారా రావుసాహెబ్ బిరుదం వస్తాయని తానుఆశించాడు. కాని తానొకటి తలుస్తే దైవమొకటి తలిచాడు. భార్య మరణించింది. తన ఆరోగ్యం చెడింది. వ్యాపారం తన భాగస్థుడి చేతిలోవదలి వేశాడు, తన పలుకుబడికి లోలోపల ఉడికిపోతూ ఇటువంటి సదవకాశం కోసమే కనిపెట్టుకొని ఉన్న వాటాదారు తన నెత్తిన చెయ్యిపెట్టాడు. అన్నీ నష్టాలేచూపాడు. కొర్తుకెళ్ళే స్థితిలో లేదుతాను. భార్య చనిపోయిన విరక్తి ఇందుకు తోడైంది. ఆస్తితెగనమ్మి అప్పులు అణా పైసలతో తీర్చేశాడు, చివరకు మిగిలింది ఇల్లు ఒక్కటే. తానాఇంటి అవుట్ హౌస్‌లోకి మారి ఆ ఇల్లు అద్దెకిచ్చి ఎల్లాగో బ్రతుకు వెళ్ళదీస్తున్నాడు. తనతో పాటు మరొక ప్రాణి కూడా బ్రతకాలి. మొదటి నుంచీ తన్ను నమ్ముకొన్న వంట తను వీరయ్య ఉండబట్టే తనకు చెయ్యికాల్చుకోవలసిన అవసరం తప్పుతోంది. ఒక్కొక్కసారి వీరయ్యను చూస్తే తనకే నవ్వువస్తుంది. తనకంటె కెద్దస్థితిలోఉన్న కాపురమున్న ఆఫీసరుగారి భార్య స్వయముగా వంటచేసుకొంటుందట, అటువంటప్పుడు తనలోటి పేద మనిలాడికి "కుక్" ఉండటం ఆశ్చర్యం కాదూ?

(2)

చిదంబరంగారి విధంగా ఆలోచించుకుంటూ పోతుంటే ఒక బట్టా తన వెనుక నుండి వచ్చి ముందుకు పోయి హఠాత్తుగా ఆగిపోయింది. ఎందుకో, అందులోంచి ఒకముసలి బంట్రోతూ ఒక మధ్య వయస్సు ఆఫీసరు దిగారు, తాను ఉట్కాసమీపించగానే ఆ బంట్రోతు "దణ్ణాలయ్యగారు. అయ్యగారు తమ కోసమే వస్తున్నారు" అన్నాడు.

"నేను బాల సుందరాన్నండి, ఈ ఊరి హైస్కూలులో లోగడ సెకండరీ టీచరుగా పనిచేశాను. ఇప్పుడిక్కడ హైస్కూలు హెడ్మాస్టరుగా వేశారు. ఈమధ్యే చార్జీతీసుకున్నా. అప్పుడు తమ ఆదరణపొందినవాణ్ణి" అని తన్ను తాను పరిచయం చేసుకున్నాడు

"మీరా? పెద్దవాణ్ణయి పోయి దృష్టిలోపం వలన గుర్తుపట్టలేక

(4 వ పేజీ చూడుడు)

మన నాయకులు-6

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి-(2)

[శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు]

పిందటి వ్యాసమందు ఈ జాతకునకు వివిధ గ్రహముల స్థితిచే ప్రాప్తించు ఫలముల చెప్పియున్నాను. ఇపుడు తృతీయభావమందు పంచమ, రాజ్యాధిపతియగు శుక్రుడు; షష్ఠ, భాగ్యాధిపతియగు బుధుడు అష్టమాధిపతియగు రవి యున్నందున ఈ గ్రహకూటమిచే ప్రాప్తించుఫలముల విచారింపవలెను.

శ్లో॥ కేంద్రే తిరికోణ పతయః
స్వసంబంధేన పరస్పరం
ఇతరైర్ పరకర్తాశ్చే ద్విశేష
శుభదాయకాః॥

కేంద్ర, త్రికోణాధిపతులు ఇతరులగు 2, 3, 6, 8, 11, 12 అధిపతులు సంబంధమొందక వారు పరస్పర సంబంధము గలవారైనపుడు విశేషఫలదాతలగుచున్నారని భావము. సహజ పాపులకు కేంద్రాధిపత్యము, సహజ శుభులకు కోణాధిపత్యము ప్రాప్తింపగా వారలకు పరస్పర సంబంధమున్న అత్యంతశుభయోగము ప్రాప్తించును. వారలకు ఇతరాధిపతుల సంబంధము అశుభము. నైసర్గికశుభులకు కేంద్రాధిపత్యము, నైసర్గికపాపులకు కోణాధిపత్యము ప్రాప్తింపగా వారలకు పరస్పర సంబంధము ప్రాప్తించిన అవయోగము, అట్టి స్థితిలో వారలకు పాపాధిపతుల సంబంధముండుట శుభము.

శ్లో॥ కేంద్రే తిరికోణనేతారౌ దోష
యుక్తావపి స్వయం
సంబంధ మాత్రాద్బలినౌ భవే
తాం యోగకారకౌ॥

కేంద్ర త్రికోణాధిపతులు స్వతస్సిద్ధముగా దోషులైనను పాపుల సంబంధము ప్రాప్తించిన యోగమొసగుచున్నారు. అనగా వారలకు 3, 6, 8, 12 స్థానాధిపతుల సంబంధం ప్రాప్తింపవలెను. ఇందులకు వేరొక భావము కూడా యున్నది. ఆధిపత్య దోషముగల కేంద్ర కోణాధిపతులు బలవంతులై పరస్పర సంబంధముగల వారయిన యోగమిస్తారని ఇందు ఈ కేంద్ర కోణాధిపతులకు ఆధిపత్య సంబంధము దోషమా? లేక సంబంధ దోషమా యనుసందేహము వివాదాంశం "బలిరా" యనుటవలన ఈ బలత్రయమెట్టిదియనుట వివరింపబడలేదు. గాన ఈ విషయము వదలి పూర్వాపరాలను ఈ జాతకమందు విచారింపగా కేంద్ర కోణాధిపత్యము గలశుక్రుడు, శేంద్రాధిపత్యపాపియై తృతీయస్థానస్థితిచే శుభఫలదాతయగుట; షష్ఠ, భాగ్యాధిపత్యములేపాపియగుబుధుడు ఈ శుక్రసంబంధమొందుట; వారిద్దరకూ అష్టమాధిపత్య పాపియగు రవి సంబంధము ప్రాప్తించుట గమనించగా బుధుడు స్వీయశక్తిచే పాపఫలములను రవి అర్ధపాపఫలములను ఇవ్వగలడని లోగడ వ్యాసమందు వివరించుట గమనించిన ఈ గ్రహముల కలియకవలన ఫలములు మార్పునొందుట విశదము రవి శుక్రులకు 8 భాగలు, శుక్రి బుధులకు 11 భాగల దూరమున్నందున వారలకు పరస్పర సంబంధమేర్పడినది. (12 భాగాలు పరిమిత వ్యవధిగా గ్రహించవలెను ఇట్టి సంబంధము కొంత బలహీనమని కూడా వెలుగవలెను. ఏలన 5 భాగల వ్యవధ మాత్రమే బలయుతమగు సంబంధతిని గల్పించుచున్నది)

శ్లో॥ యోగకారక సంబంధాత్
పాపినోపి గతస్వతః
తత్తద్భుక్త్యను సారేణ దిశేయు
ర్యోగిశం ఫలమ్॥

తృతీయ షష్ఠాష్టమ వ్యయాధిపత్యములవలన పాపత్వమొందిన గ్రహములు యోగకారక గ్రహసంబంధము వలన యోగమొసగుచున్నవి. ఈ లగ్నమునకు రవి పాపి. ఇందు వారల సంబంధము ప్రభావము దు ప్రాప్తించిన యోగఫలమో వివరింపవలసియున్నది. ఈ లగ్నమునకు పాపియగు రవి. కేంద్రకోణములందు శుక్రుడు. పాపస్థానములందు యోగమివ్వడు. ఈ విధి శుక్రయతి కేంద్రకోణములందు శుభము. బుధసంబంధము పాపము. అందునూ పాపస్థానమగు తృతీయమందు- అశుభము అగుగా కొంతవరకు అవయోగమని చెప్పవలెను ఈ లగ్నమునకు బుధ, శుక్రుల సంబంధ మశుభమని పరాశరవచనము గాన ఈ గ్రహము

(5వ పేజీ చూడుడు)

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారిక్కలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలనే కాక, విద్యుత్శక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన తీవ్రతరలో విశ్రాంతి పొందగలరు.

సం॥పదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు పెంట్ మేరిస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

(మా సినిమా ప్రతినిధి)

హైదరాబాదులో ఫిలిం పరిశ్రమ: ఒకఅభిప్రాయం

బాపుగారు మనిషి అను సాంఘిక చిత్రపరచి హైదరాబాద్‌లో చిత్రనిర్మాణానికి తలపెట్టిన దర్శకనిర్మాత శ్రీ బాపుగారు ఇలా వ్రాస్తున్నారు:

"హైదరాబాదులో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి పరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయం. యాభయి సంవత్సరాల భారత ఫిలిం పరిశ్రమ చరిత్రలో ఒక ముఖ్యస్థానాన్ని సంపాదించు కొన్న తెలుగు సినీరంగానికి మొట్టమొదటి నుండి అన్ని ఆటంకాలే ఎదురైనాయి సరిగైన నిర్మాణకేంద్రం లేక, పోటీకాలం లేక టూరిస్టు వెంచరిస్టులాగా కొల్హాపూర్, కలకత్తా, బొంబాయి, మద్రాసులకుపోయి చిత్రాలు నిర్మించి తెలుగు ప్రజలకు తెలుగు సినిమాలు అందిస్తూ వినోదము కలిపిస్తూవచ్చారు. ఇప్పుడు మన రాష్ట్రప్రభుత్వ చలువ వల్ల తెలుగుదేశాన మన తెలుగు సినిమాలు నిర్మించే అవకాశాలు కల్పించ పూనుకొన్న రాష్ట్రప్రభుత్వ ఉద్దేశం గణనీయమే హైదరాబాదు నగరము కూడా అన్నివిధాలా తెలుగు సినీ రంగానికి, అనువైనస్థలము. విస్తీర్ణముగల ప్రదేశములో పట్టణానికి దూరంగా అన్నివిధాల తోటలు కొండలు, గుట్టలు అడవులు, పల్లెలు, గ్రామాలు, పేటలు, కొత్త కొత్త కట్టడాలు, రోడ్డులు నది ఉన్నాయి. వాణిజ్యానికి కూడా అనువుగాఉన్న రాష్ట్రరాజధాని నగరమిది.

ఎన్నిఅవకాశాలు ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో సినీరంగ వ్యవహారాలు నిరాశాజనకంగా ఉన్నాయి. ప్రభుత్వ ఆశయం సిద్ధించాలంటే పరిశ్రమను అనుకొన్నరీతిగా సస్థిరపడాలంటే తక్షణము, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రభుత్వం ఉన్న రెండు స్టుడియోలూ అనివసులు వీలుగా కొన్ని పద్ధతులు పాటించాలి.

[illegible] నిర్మాణానికి అవసరమైన [illegible] పరికరాలు అందుబాటులో ఉండేట్టు శ్రద్ధతీసుకోడం అవసరం.

ముడిఫిలిం కొరకు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి తెలుగు సినిమాలకు పరిశ్రమ ముడిఫిలిం సరిగ్గా ఇచ్చేలాగు హైదరాబాదునే డిపో గా ఏర్పాటు చేయించాలి. కాగా హైదరాబాదులోనే ముడి ఫిల్ము డీలర్సు ఏర్పాటు జరగాలి.

పరికరాలు లేకుండా బ్లోగుపెంచినా లాభంఉండదు. ఇక్కడి ప్రొడ్యూసర్లకాదల్సి స్టుడియో యజమానులు కూడా అద్దెలు తగ్గించి కాల్ షీటుకు రు 500 ఛార్జిచేసేట్లు చూడాలి.

ప్రభుత్వం చిత్రానికి 60 వేల రూపాయల సబ్సిడీని నగదు రూపేణా ఇచ్చేబదులు అదిలున మేరకు సాంకేతిక సహాయంచేస్తే నిజంగా పరిశ్రమ శిలాసులు మారుకుపోతారు. లేక పోతే కేవలం రూపాయల బేరం తప్ప వలిజరగదు.

నేడు హైదరాబాదులో పాతిక మంది తమతమ చిత్రనిర్మాణానికి ప్రయత్నిస్తున్నా వీరలుగు రైదుగురో ఆర్థిక సోమతతో నిర్మాణం కొనసాగించ గల్గుతున్నారు. తక్కినవాళ్లంతా అనేక విధాల ఆటంకాలతో అవస్థపడుతున్నారు. ఇక్కడి నిర్మాతలంతా ఒక సమంగా నిలిచి ఒకరికి ఒకరు సహకరించి నిర్మాణాన్ని కొనసాగిస్తే, తొందరలో మరికొంతమంది ఈవ్యాపారానికి పూనుకుంటారు. అప్పుడు తొందరలోనే నగరంలో ప్రభుత్వము ఆశించినట్లు ప్రజలు కోరేట్లు ఆంధ్ర సినీరంగం రూపొందించవచ్చు హైదరాబాదు నగరంలోనే.

సెన్సార్ బోర్డు ఏర్పాటుచేసే విషయం కూడా ప్రభుత్వం ఆలోచించాలి నిర్మాతలుకూడా భారీబడ్జెట్‌తో నిర్మాణం మొదలెట్టక తక్కువ వ్యయముతో మంచిచిత్రాలు నిర్మించే దీక్ష పూనడం కూడా హైదరాబాదులో సినీపరిశ్రమకు ఒకప్రత్యేక లక్షణం కావాలి. డిస్ట్రిబ్యూటర్లు కూడ పరిశ్రమ ఆర్థిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోక తప్పదు. కాబట్టి డిస్ట్రిబ్యూటర్లు కేవలం జాబ్బాపిమీద ఆధారపడి కొత్తవారిని నిర్లక్ష్యం చేయడం కాకుండా ధయిర్యంగా రంగంలో తమకుగల పలుకుబడినే పాతికరిగా పెట్టబడిగా చేసుకొని కొత్త ఉత్తమ చిత్రాలను తీసుకొని నిర్మాతలకు తోడ్పడాలి.

గుంటూరులో సినీ ప్రేక్షక మహాసభలు

గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులు (శ్రీ) అంకమ్మగారు కన్యశాలపర మేశ్వరి ఆలయంలో జరిగిన పరిస్థితిని ఫిబ్రవరి 6న ఆంధ్రప్రదేశ్ ఫిల్ము ఫాన్స్ సంఘం సంచాలకుడు సభలకు ప్రారంభోత్సవం జరిపారు. సర్వశ్రీ (శ్రీ) లాల్ బహదూర్ శాస్త్రి, ప్రభుత్వ దర్శక నిర్మాతలిమల్ బాయ్, ఉత్తమ నటుడు (శ్రీ) కె. వి. లాల్, కర్మల ఆకస్మిక మృతికి సంతాపసూచకంగా రెండు నిముషాలు మౌనము పాటించి సభవారు సంతాప తీర్మానం కావించారు.

నుధాహాలం చిరిత కేంద్రాల నుండి విచ్చేసిన దెలిగేట్ల మీటింగ్ సంఘాధ్యక్షులు (శ్రీ) కృష్ణ మోహన్ ఆధ్యక్షతను జరిగింది. తెలుగులోకేవే చిత్రాలకు హైదరాబాదులో ప్రవేశక సెన్సారు బోర్డు ఏర్పాటుచేయాలనీ, అప్పటి వరకు ఇప్పుడున్న సెన్సారు బోర్డులో ఆంధ్ర ఫిల్ముఫాన్స్ సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని తీర్మానించింది.

సాయంత్రం ఛేంబర్ ఆఫ్ కామర్సు హాలులో "ఫిలిం పరిశ్రమ-సహకార విధానం" అనే గోష్ఠి ఏర్పాటైంది. ముఖ్యమంత్రి (శ్రీ) అక్కినేని నాగేశ్వరరావు ఫిలిం పరిశ్రమలో నూతన జీవము, మంచి చిత్రాలు రావటం ఎంతయినా అవసరమని ప్రజల దృక్పథం అందుకు తగినట్లు మారాలనీ తమ ప్రారంభోపన్యాసంలో అభిప్రాయపడ్డారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు డా॥ ఆర్. వి. సుబ్బారావు స్వాగతం పలికారు. "ఫిలిం పరిశ్రమను అనుకొన్నరీతిగా సస్థిరపడాలంటే తక్షణము, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రభుత్వం ఉన్న రెండు స్టుడియోలూ అనివసులు వీలుగా కొన్ని పద్ధతులు పాటించాలి.

ముఖ్యమంత్రి [illegible] ఆలోచించి చిత్రాలు తీయడం అవసరం. ఇక్కడి ప్రొడ్యూసర్లకాదల్సి స్టుడియో యజమానులు కూడా అద్దెలు తగ్గించి కాల్ షీటుకు రు 500 ఛార్జిచేసేట్లు చూడాలి. ప్రభుత్వం చిత్రానికి 60 వేల రూపాయల సబ్సిడీని నగదు రూపేణా ఇచ్చేబదులు అదిలున మేరకు సాంకేతిక సహాయంచేస్తే నిజంగా పరిశ్రమ శిలాసులు మారుకుపోతారు. లేక పోతే కేవలం రూపాయల బేరం తప్ప వలిజరగదు.

(శ్రీ) గోపాలరెడ్డి నాటక, సినిమాల కారతమ్యము తెలిపి సభాధ్యక్షత కొన్ని సూచన లిచ్చారు. విమర్శకులు గుంటూరుచిచ్చేసిన ప్రముఖ జర్నలిస్టులందరు పాల్గొన్నారు. (శ్రీ) ఆర్-వి-యస్-సుబ్బారావు ప్రసంగిస్తూ చదివారు. నటీనటులు సముచితరీతిని కృతజ్ఞత తెలిపారు.

ఫిలిం ఫాన్స్ సంఘం ఐదుమతులను పొందిన వారు వీరు:

ఉత్తమచిత్రం "సుమంగళి", ఉత్తమ నటుడు ఎన్-టి- రామారావు, దర్శకుడు అడుర్తి సుబ్బారావు, సంగీత మహాదేవన్, రచయిత ఆచార్య ఆత్రేయ, ఉత్తమనటి సావిత్రిగణేశ్, సహాయనటుడు జగ్గయ్య, సహాయనటి గీతాంజలి, హాస్యనటుడు పద్మనాభం, నూతన నటుడు రామ్మోహన్, నూతన నటి సుకన్య, బాలతారలు మాస్టర్ బాబు, బేబీ రోజారాణి.

ఆ సాయంకాలము ఛేంబర్ ఆఫ్ కామర్సు హాలులో "సంఘజీవనము నకు ఫిలింఫాన్స్ సంఘ కృషి అను గోష్ఠికి ఆంధ్ర ఫిలిం, అర్నలిస్టుల సంఘ అధ్యక్షులు "సినిమా" పత్రికా సంపాదకులు (శ్రీ) జంటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్ (శ్రీ) ఎమ్-వి-రాజగోపాల్ ప్రారంభోపన్యసించేశారు. డా॥ ఎం అనుసేశ్వరరావు, (శ్రీ) పి. రామచంద్రరావు ఫిలింఫాన్స్ సంఘాల పాత్రను గూర్చి చెప్పారు

ఫిలింఫాన్స్ సంఘ ఉపాధ్యక్షులు "ఆచార్య" (శ్రీ) నూతి నారాయణ రావు సినీపేక్షక సంఘం కృషిని వివరించి నిర్మాణాత్మక సూచనలిచ్చారు. ప్రధాన కార్యదర్శి (శ్రీ) తుర్లపాటి కుటుంబరావు వందన సమర్పణచేశారు. అతిథులందరికీ రాత్రి విందు ఇరిగినది. పిమ్మట సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది వారు నూతన కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నికయినారు:

(శ్రీ) బెజవాడ గోపాలరెడ్డి గౌరవ అధ్యక్షులు; ఆర్-వి- సుబ్బారావు (అధ్యక్షులు), నూతి నారాయణ రావు, జి. కృష్ణమోహన్, పాలాది రామయ్య ఎం-ఎల్-సి- (ఉపాధ్యక్షులు), తుర్లపాటి కుటుంబరావు (ప్రధాన కార్యదర్శి), మరిఅయిదుగురు కార్యదర్శులు, 30 మంది కార్యవర్గ సభ్యులు.

శ్రీ యాదగిరి మాహాత్మ్యం

తెలంగాణాలో లక్ష్మీనృసింహ నిలయమైన సుప్రసిద్ధమైన (శ్రీ) యాదగిరి క్షేత్రమాహాత్మ్యమును వెండితెరపైకి యెక్కించడానికి హారతి ఫిలింస్ వారు సర్వసన్నాహాలు జరుపుతున్నారు. ప్రస్తుతం స్థలపురాణానికి సంబంధించినకథ, స్క్రిప్టుపని చకచక సాగుతున్నది. అతిత్వరలో ప్రముఖ కారాగణాన్ని యెన్నుకుని ఈ చిత్రమును (శ్రీ) కె రాజమల్లు (ఎం. ఎల్. ఎ) నిర్మించ తలపెట్టారు రచన (శ్రీ) ఎ. వేణుగోపాల్, దర్శకత్వం (శ్రీ) రాజశేఖర్ హైదరాబాద్‌లోనే ఈ చిత్రనిర్మాణం సాగుతుందని తెలుస్తున్నది.

సీతారామాంజనేయ పిక్చర్స్

సీతారామాంజనేయ పిక్చర్స్ సంస్థ నిర్మించ తలపెట్టిన "సంగీత లక్ష్మీ సాహిత్య చిత్రానికి మొన్న 11వ తేదీన మద్రాసు నారదానిస్టుడియోస్‌లో ముహూర్తోత్సవం జరిగింది దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి అధ్యక్షులు (శ్రీ) బి. నాగిరెడ్డి పూజాధికాలు నిర్వహించగా మద్రాసులోని రష్యా కాన్సుల్ జనరల్ జి. వి. కవేరిన్ కెమెరా స్విచాన్ చేశారు. దర్శకుడు (శ్రీ) తాతినేని ప్రకాశరావు క్లాప్ కొట్టారు ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం (శ్రీ) గిడుతూరి సూర్యము. సంగీతం రాజేశ్వరరావు, పాటలు - మాటలు ఆత్రేయ కెమెరాఆర్కయ్య నృత్యాలు శివ ఎస్ రెడ్డి; తారాగణంలో ఎన్-టి- రామారావు, ఎస్. వి. రంగారావు, రమణారెడ్డి, నాగభూషణం, రాజబాబు, జమున, ఎల్. విజయలక్ష్మి, సూర్యకాంతము, నిర్మల, ప్రసాద్ మున్నగువారున్నారు. నిర్మాత (శ్రీ) పి. సరసింగరావు సమర్పణ (శ్రీ) ఎ ఆర్. సుబ్బారావు.

సినీ టెక్నిషియన్లకు పోలెండ్‌లో శిక్షణ

పూనాలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి పట్టభద్రులైన 12మంది టెక్నిషియన్‌లను ఉన్నతశిక్షణకోసంపోలెండ్ పంపటానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈవిద్యార్థులను దర్శకత్వం, ఎడిటింగ్ సౌండ్ ఇంజనీరింగ్, సినిమాటోగ్రఫీల్లో పోలిష్ ఫిల్మ్ ఎడమీలో ఉన్నత శిక్షణ పొందటానికి పోలిష్ ప్రభుత్వం ఆహ్వానించింది.

1966 కామన్వెల్తు ఫిలిమ్ అవార్డుకు ఆహ్వానాలు

1966 డాక్యుమెంటరీ ఫిలిమ్ అవార్డు పోటీకి ఫిలిమ్‌లను పంపవలసినదిగా కామన్ వెల్తు దేశాలను లండన్‌లోని రాయల్ సొసయిటీఆఫ్ ఆర్ట్సు కోరుతున్నది జూన్ 30 లోగా ఫిలిమ్‌లను పంపాలి ఒక ప్రత్యేక లక్ష్యంతో తయారయిన డాక్యుమెంటరీ ఫిలిములన్నీ ఈ పోటీలో పాల్గొనవచ్చు. ఉత్తమచిత్రానికి బహుమతిగా వెండి పతకం, షిల్లింగ్ ఇస్తారు.

సమీక్షలు:

"సాథ్ అవుర్ ఆవాజ్"

ధనికులు బాలస్థాయి సాధారణ సినీ ప్రేమగాథలు సంగీత నృత్య విశిష్టతను మప్పి [illegible] ధానాయకీ నాయకుల్ని సాథ్ అవుర్ ఆవాజ్ (సంగీతం-గానం)కు పరవశించే కళాకారులుగా చిత్రించి చిత్రీకరణను మాయగా సోయగంతో రంగుల్లో చిత్రవిచిత్రన్యాయాలతో సమర్పించిన మాయాగాథ ఎస్.ఎస్ ఐ. ఫిలింస్ వారి "సాథ్ అవుర్ ఆవాజ్".

ధనికకుటుంబాలగాథ కాబట్టి భారీ సెట్టింగులతో ప్రేక్షకుల్ని ఆకర్షించుకొనే అవకాశం పూర్తిగా వినియోగించుకోలేదని. కథానాయకులు (జాయ్ ముఖర్జీ, సైరాబాను) కళాకారులు కాబట్టి ఒకరుపాడడం మరొకరు నృత్యంచేయడము అందులో రకరకాల (భరతనాట్యం నుండి బాల్‌రూం డాన్స్ దాకా) నృత్యాలు సైరాబాను నేత్రదర్శనావేశ దర్శకుడు సుబోధ్ ముఖర్జీ, సంగీత దర్శకుడు నౌషద్, నృత్య దర్శకులు పి.ఎల్. రాజ్, రోషన్‌కుమారి చిత్రాన్ని ఆకర్షణీయమైన కాల్పనికీకరణలో కృతకృత్యులయ్యారు. కథమూడు మాయగా ప్రారంభమౌతుంది. ప్లాష్ బ్యాక్ పద్ధతిలో సాగుతూ కథలోలేని కథనాన్ని రూపొందించడం అభినందనీయం. స్క్రీన్‌ప్లే-మాటలు అభిరుచి నాయకీనాయకులు పేరుకు అటుంటగా ఒక మహారాజకుమార్ ప్రవేశించి ఇరువురిని కార్యత్యముగా విడదీస్తాడు. మహారాజకుమార్‌కు లొంగడం ఇష్టంలేక నాయిక చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోగా కథానాయకుణ్ని మహారాజకుమార్ పిస్తోలుతో చంపివేస్తాడు. మామూలు మాయాగాథలో ఒకపాత్ర సజీవంగాఉండి రెండో పాత్ర భూతముగా ఉండడం మామూలు, కాని ఈ చిత్రములో నాయకనాయికీ పాత్రలు రెండూ భూత పాత్రతో కావడం మరొకవిశేషం, సైరాబాను నృత్యాలు, నౌషద్ సంగీతం కథలేని ఈ మాయాకథకు ప్రాణముగా నిల్చాయి. కథాఘట్టాల శూన్యత్వాన్ని ప్రేక్షకులు అనుభవించకుండా అలరించే మాయాకథ "సాథ్ అవుర్ ఆవాజ్".

లోగుట్టు పెరుమాళ్ళకెరుక

గౌరీఫిలింస్ వారి అపరాధ శోధన చిత్రం "లోగుట్టు పెరుమాళ్ళ కెరుక" గీతాంజలి, రాజశ్రీల ఆకర్షణలతో, శోభన్‌బాబు విశేషనీయ నటనతో ఊహించనీలుకాని వస్పెన్స్‌తో అవాకర్షకంగా నడుస్తున్నది. ఈచిత్రంబిడదల తేదీనాటికే చిత్రం మొదటిలోనే మరణించే కె.వి.యస్ శర్మ నిజజీవితం కూడా చాలించడం కాకతాళీయమైప్రేక్షకుల సానుభూతిని అర్జించుకుంది. రాజన్య వ్యాపారుల ముసాను మట్టు పెట్టడం ఈచిత్రం కథ. వస్పెన్స్ కథలకు అవసరమయినన్ని ముప్టి యుద్ధాలూ, పేమ లూ, పెద్ద మనుషులు ముసుగుజీవితాలూ అన్నీ వినోదాంశాలందిస్తాయి. రాజశ్రీ, శోభన్‌బాబుల నటన, కోదండపాణిసంగీతం చిత్రంలో కేళ్కొనదగినవి దర్శకుడు శ్రీ దాస్, రచన శ్రీ కృష్ణమూర్తి.

1966 ఫిలిం డైరీ

హైదరాబాద్ ఫిలిం వాణిజ్యమండలి ఆధ్వర్యాన వెల్వడిన తాజా ఫిలిం డైరీ మా కార్యాలయానికి చేరింది మన్నికగల జాకెట్‌తో ప్రముఖహిందీ, తెలుగు తారల పూర్తి పేజీ చిత్రాలతో హైదరాబాద్ ఫిలింఛాంబర్ కు సంబంధించిన పూర్తి వివరాలతో డైరీ ఫిలిం బేస్డ్ కాకుండా సాధారణ ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంది. దీని వెంట ఫిలింబేస్డ్‌కు చెందిన అన్నిబొలిఫోన్ నంబర్ల అకారక్రమ సూచి పుస్తకము అనుబంధంగా ఇవ్వబడింది. నీలి మాటిక్ నిలువరణ; తంతి తపాలా సమాచారం; బస్ రైలు, విమానసర్వీసుల వివరాలు. హైదరాబాద్ నగరంలోని ఫిలింపరిశ్రమ స్టుడియోలు నిర్మాతల పూర్తి వివరాలూ సమస్తలవివరాలు ఈడైరీలో పొందుపరిచారు. అకర్షకంగా ఉపయోగకరంగాఉన్న ఈ డైరీ వెల రు. 4.

ఖద్దరు శాల్వా

(8 వ పేజీ తరువాయి)

పోయా బాబూ, అన్యథా భావించకండి" అన్నారు చిదంబరంగారు.

"నన్ను మన్నించండి. వెనకటి లాగే సుందరం అనండి, ఆనాడు కార్మికత్తగా ఉద్యోగంలోకివచ్చి ఆర్థిక చిక్కులలో ఉన్న నన్ను మీరాదరించారు. ఊరు చాలా మారింది. రాగానే మీ సంగతి చాలామందిని అడిగా. ఎవరూ చెప్పలేకపోయారు చివరకు తమలాగే పెద్దవయస్కుడయిన ఈ మాబంట్రోతుచెప్పాడు. తమ పరిస్థితిలో వచ్చిన మార్పులు కూడా చెప్పాడు. ఏమైనా మనం గోష్ఠి యత్నీకృత కార్య సాఫల్యము, విశాఖ-ఆకస్మిక రాజసన్నానము, 14 ఇష్టమిత్రగోష్ఠి కాల్పాటనము 18 బంధు దర్శనము వర్తకుల సేవాము 19 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము.

వృశ్చికం

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ

ఈవారము సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్య మొకవంక - అనారోగ్య మొకవంక ఉంటూ ఉంటవి. లోకుల చూపులో చులకనయగుట, ముప్చిరిగొన్న భీతి సంప్రాప్తమవుతుంది 17, 18, 19 తేదీలు మంచివి. అనూరాధ - మిత్రజన సహాయము, 14 బంధుదర్శనము సుఖభోజనము. 19 బంధు దర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము, జ్యేష్ఠ-నూతన కార్య నిర్మాణము, 15 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్ర ధారణ 19 బంధు దర్శనము ధన లాభము.

ధనుస్సు

మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము

ఈవారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. అప్రస్తుతకలసి వస్తుంది. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని విడువని వ్యయము, దుఃఖము, క్లేశము సంప్రాప్తమవుతవి. మూల - ప్రయత్నముతో కార్యసాధనము 15 బంధు దర్శనము అమిశాహార భక్షణము. పూర్వాషాఢ-ఆకస్మిక ధన వ్యయము. 16 ఇష్టమిత్రగోష్ఠి ఉద్యానము. ఉత్తరాషాఢ-చిత్రిక వస్తులాభము 18 బంధు దర్శనము భోజనమువల్ల నీరసము.

మకరం

ఉత్తరాషాఢ 2, 3 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యము బాగుంటుంది. కాని విడువని వ్యయము, ఇనుమడించిన పాని, భీతి సంప్రాప్తమవుతవి. శ్రవణం-యత్నీకృత కార్యాలస్యము, 17 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము, ధనిష్ఠ ప్రయత్నీకరణ మూలక ధనలాభము, 18 ఇష్టమిత్రగోష్ఠి వింత వార్తలను వినుట. 17 బంధు దర్శనము సంఘములో గౌరవము.

కుంభం

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర, 1, 2 3 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. అప్రస్తుతకలసి వస్తుంది. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని విడువని వ్యయము, దుఃఖము, క్లేశము సంప్రాప్తమవుతవి. మూల - ప్రయత్నముతో కార్యసాధనము 15 బంధు దర్శనము అమిశాహార భక్షణము. పూర్వాషాఢ-ఆకస్మిక ధన వ్యయము. 16 ఇష్టమిత్రగోష్ఠి ఉద్యానము. ఉత్తరాషాఢ-చిత్రిక వస్తులాభము 18 బంధు దర్శనము అనారోగ్యమువల్ల నీరసము.

మీనం

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము, విడువని వ్యయము, కలహము, సంతాపము ఆపద, శోకము సంప్రాప్తమవుతవి 15, 16, 17 తేదీలు మంచివి ఉత్తరాభాద్ర- యత్నీకృత కార్య సాధనము. 14 బంధుదర్శనము కలిసి సంభాషణ, 19 బంధు దర్శనము మానసోల్లాసము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము, రేవతి- స్వాతి కారాభివృద్ధి 15 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 19 బంధుదర్శనము సంగీత సరస సల్లాపములు.

నిమిత్తమాత్రుడం. ఒకనాడు ఊరిని తమ ఆధీనంలో ఒక్కుణ్ణిచేసి పడిపోయారు. [illegible] అనుభవించారు. [illegible] లైబ్రరికి [illegible] వచ్చినవి పని [illegible] కుండా [illegible] స్కూలులో రిపబ్లిక్ డినోత్సవాలు, వాటికి తమర్ని ఆహ్వానించడానికి వస్తున్నాను, ప్రసిద్ధ సంఘ సేవిక శ్రీమతి జానకి దేవి గారు అధ్యక్షురాలు-గా వస్తారు- ప్రొద్దున జండా వందనం, సాయంకాలం టీ పార్టీ సభ, వినోద కార్యక్రమం వుంటాయి, పెద్దలు తమరు చలిలో ఉన్నారు. సమయం పశాక సందనాలికి రాలేకపోయినా సాయంకాలం టీ పార్టీకి సభకు రావాలి తప్పదు" అని ఆహ్వానించాడు కాలకుంగగం.

"నేనెందుకు వాయిదా మూలున్న ముసిలాడ్ని!" అన్నారు చిదంబరంగారు.

"అలా అనకండి తమ దగ్గరకు వస్తుంటే తరుచేరనివిధం వారు. రోడ్డు మీదే చెప్పాలని అనుకోక తప్పక రావాలి. మళ్ళా తమ దర్శనంకోసం కొంటా" అంటూ జట్కా మళ్ళించమన్నాడు బాలసుబ్రహ్మణ్యం.

[3]

ఈఆహ్వానం వినేసరికి చిదంబరంగారికి సంతోషం ఆశ్చర్యం కూడా కలిగాయి. తనకిటువంటి ఆహ్వానాలు వచ్చేరోజులు పూర్తిగా పోయాయనుకొన్నారు. మళ్ళీ హెడ్మాస్టరుకే బుద్ధి పుట్టడమేమిటి? ఈమధ్య క్రొత్తగా చిన్న జీవరుగా హోదాలో ఈవూరువస్తే జీతం అందక బాధపడుతున్నప్పుడు తన యింట్లో ఒక నెలా పరిహేరుగోజులు కాపోలు అన్నం పెట్టి వుండడానికి స్థానం యిచ్చాడు. కొంత మంది యెంత చిన్న పురస్కారమైనా జ్ఞాపకముంచుకొంటారు.

ఇంటికివచ్చి బట్టలు మార్చుకొంటూంటే నడకు వెళ్ళడానికి తగ్గ బట్టలున్నాయా అనే సందేహము చిదంబరంగారికి వచ్చింది. కాలము నాడు తాను రాజభక్తి సమావేశాలకు వెళ్ళేటప్పుడు గ్లాస్కోట్ పంచె, ప్లేటు కోటు తలమీద జరీ అంచు తలపాగా [illegible] మీద [illegible] వేసుకొనే వాడు. ఇప్పుడా పద్ధతులు మారాయి. ఇద్దరు పోయినపోయింది, ఒక ఇద్దరే నన్నుచూటేమిటి. మీటింగు కెళ్ళడానికి తగిన ఏ బట్టలూ లేవు తన దగ్గర.

భోజనం దగ్గర తనకున్న ఏకైక ఆప్తుడు వీరయ్యతో అన్నాడు,

"వెనక మనయింటిలో కొన్నాళ్ళు భోజనం చేసేవారే ఆ బాలసుందరం మాష్టారు మన ఊళ్ళో హైస్కూలు హెడ్మాస్టరుగా వచ్చారు వీరయ్యా, ఇవ్వాళ్ళ కనబడి వాళ్ళ స్కూలులో రిపబ్లిక్ దినోత్సవానికి రమ్మని మరీమరీ చెప్పాడు" "తప్పక వెళ్ళండి బాబూ! వారంతగా చెప్పినప్పుడు కూడదేం?" "నాకూ వెళ్ళాలనేవుంది కనకయ్యా మనను మాత్రం పిలిచేవాళ్ళెవరు? కాని గుడ్డల్లేవు. ఒకమాత్రం ఇద్దరు ఖండవా కాని శాల్వాలాని వుండాలా. ఇప్పుడు నే వైన వేసుకొంది చిరిగిననే పంచిలో మురికి. కొనుక్కుందామంటే యివ్వాళ్ళ 25- నాలుగయిరు తేపీల్లోగాని అద్దె అందదు. వున్నపళ్ళా వెడ్డాలో వున్న పంచె ఆ కాలం నాడెప్పుడో కుట్టించుకున్న పాత గాంకోటు.

"ఏం చెయ్యాలో తెలీడంలేదు" అన్నారు దీనంగా.

"[illegible] కోటుఎంత పాతదైనా [illegible] మీరు నవ్వినట్లు ఇద్దరు శాల్వాలు ఖండవాగానే కట్టుకుంటే అది కప్పేస్తుంది. ఆ ఆ ఏర్పాటేకో నేనూహించుకొంటాను" అన్నాడు అభయహస్తమిచ్చేశారు వీరయ్య.

"వీరియ్యా! నీకగ్గర డబ్బు ఏ కొంచమైనావుంటే దాంతో కొనడముకాని ఎవరిదగ్గరైనా ఎరువుతేవడంకాని చేయగలవేమో చూడు" అని హెచ్చరించారు చిదంబరంగారు.

"మీకాభయం వద్దు బాబూ అటువంటి పనేదీచెయ్యను" అని వాగ్దానం యిచ్చారు వీరయ్య.

ధోతీసిచ్చివిచిరంబరంగారు పెట్టి తీసి అంగరోవ్వు పాత లాంగ్ కోటువంకా, తెల్ల పంచెవంకా తృప్తిగా చూశారు. శాల్వా లేక ఖండవా విషయంలోనే భయంగా వుంది. వీరయ్య తన మాటనిల్పుకుంటాడో? ఆ రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపట్టింది.

చిరంబరంగారు ఆరోజు పొద్దరాదేలేచి కాలకృత్యాలుతీర్చుకొని కాఫీ తాగుతూ వీరయ్య శాల్వా ప్రస్తావన తెస్తాడేమోనని చూచారు కాని అతను తేనేలేదు. పొద్దున్నా మధ్యాహ్నంగా మారింది. మధ్యాహ్నం సాయంత్రం రూపం ధరించపోతూంది. "ఏం చేస్తాం లేక పోతే పుస్తదాన్నే వేసుకువెళదాం" అనుకొని మీటింగుకు వెళ్ళడానికి తయారవడానికి లేస్తుంటే వీరయ్య వచ్చాడు, ఒక చేతిలో కాఫీగ్లాసు మరో చేతితో వెరే మడతపట్టుకొని ఆయన కాఫీతాగి మడత విప్పారు. అది లేత కాషాయరంగు ఖద్దరు నళాల్వా. ఉతికి చేతితో యిస్త్రీచేసి శాల్వా. తానెప్పుడో చూసినట్లు జ్ఞాపకమున్న శాల్వా.

"ఇదెక్కడిది వీరయ్యా" అని అడిగారు ఆశ్చర్యంతో ఆనందంతో. "ఇది కొనాలేసు ఎవరూ తేలేదు బాబూ ఇది తమదే. కొన్నేళ్ళక్రితం అమ్మగారు బ్రతికున్న రోజులలో కొందరు సత్యాగ్రహం అమ్మాయి [illegible] ఖద్దరు అమ్ముకొచ్చారు తమకు కొన్నాడు. అని గాంధీగారి మూమెంటు రోజులు కనుక తమకు అధికారులతో వుండే సన్నిహితం వల్ల వాటిని వాడద్దని అమ్మగారితో అన్నాడుట. ఆ చల్లని తల్లి దానిని పూరికే పడెయ్యడమెందుకని వీరయ్యా నీవు వాడుకోమని నాకిచ్చాడు. అప్పటిలో నా దగ్గర వేరే కండవా వుండడంవల్ల దీనిని వాడలేదు. దురదృష్టవశాత్తు అమ్మగారిలా [illegible]

తప్పక చూడండి తప్పక చూడండి

సహజమైన సెట్టింగులు, కలర్ ఫోకసింగ్ లైట్లు, మృదు మధురమైన సంగీతం హృదయమును రంజింపజేయు డ్యాన్సులు

సినీ నటీనటుల బృందంతో మహోజ్జ్వల

నాటకప్రదర్శనం

నాగభూషణం సమర్పించు

రవిఆర్టు థియేటర్స్ (రిజిస్టర్డు) వారిచే

"కలికాలం"

సినీ నటీనటులు: శ్రీ నాగభూషణం, శ్రీమతి సీత అండ్ పార్టీ.

తేదీలు:

13-2-66 బోధన్: దేశ్‌ముఖ్ ఘడిలో

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవముగల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) మగవాండ్లు గాని ఆడవాండ్లు గాని గుప్తరోగములవారు మొదటిదినమే వచ్చి డాక్టరు గారిని సంప్రదించి సరిక్రొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు అతిలోకౌషధములకు పేరుగనినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్ద వయస్సులో బలహీనతవల్లనైన, మరియు వివిధములవల్లనైన బలహీనము కల్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క సరోగమైన, పైల్స్, దమ్ము వివిధమైన మీకు సంతోషములేకుండ బాగు చేయబడును. నరముల బలహీనత విశిలిమిషన్‌లతో చేయబడును ఒకే రోజు బాగుగా చేయబడును.

సంప్రదింపు సమయము :- ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు
సా॥ 5-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రెడ్ చేసిన టైరు 56,394 మైళ్ళు వచ్చింది ఇంకా పనిచేస్తుంది*



టైర్ల రికార్డు	
మొట్టమొదట కొత్తటైరు-	36,987 మైళ్ళు
తొలిసారి టివియస్ రిట్రెడ్-	41,073 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రెడ్	15,321 మైళ్ళు, అంతా 10,000 మైళ్ళనూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రెడ్ మీదున్నది. మరొకసారి కూడా రిట్రెడ్ చేయవచ్చు. టివియస్ రిట్రెడ్‌లో ఇటువంటి అసాధారణమైన నమ్మిక సామాన్యం. శాస్త్రీయంగా, శ్రద్ధగా, జాగరూకతతో రిట్రెడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది:

1. పైర్లను క్షుణ్ణపరచి, గాజు చింకులు, మేకులు, రాళ్ళు మొదలగు బాహ్య పదార్థాలను కొంగుంచి, లోపలి దెబ్బతిన్న భాగాలను జాగ్రత్తగా రిపేరుచేసి, మేలిరకం రిట్రెడింగ్‌కి సిద్ధం చేస్తాము. 2. అవసరమైనచోట కొత్త స్టైలను చేర్చి కేసింగులను దృఢపరుస్తాము. 3. రిట్రెడింగుకు ఉపయోగించే మిక్కిలి దళసరి వాల్కెరాక్ రబ్బరులోని జిగురును కాపాడడానికి, ఎయిర్ కండిషన్డ్ గదులలో భద్రపరచి ఉంచిన రబ్బరు అది.

టివియస్ రిట్రెడ్ టైరు మొత్తముమీద చాలా మైళ్ళు వస్తుంది. మీరు చెల్లించే ఒక్కొక్క రూపాయికి మీకు ఎక్కువ మైళ్ళు గిట్టుబడి.

TVS

టివియస్ - ఇండియాలో రిట్రెడ్ చేసే సంస్థల్లోకల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,
(టివియస్ గ్రూప్)
ఫ్యాక్టరీలు: మదురై-మద్రాసు-కోయంబటూరు
బెంగళూరు-తిరువల్లెరి-సికింద్రాబాద్
గుర్తుంచండి: ఇది ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకు టైరు మాత్రము. పిల్లాడులు మా మద్రాసు ఆఫీసులో మాదగవచ్చు.

JWT/TVS/SI/1004

జాతకం

(8 వ పేజీ తరువాయి)

కలియక వలన పాపఫలములే ప్రాప్తింపనున్నవని గ్రహించుట శాస్త్ర సమ్మతము-

ఈ జాతకమందు రాజ్యభావమునకు యోగకారకుడగు కుజదృష్టి, లాభభావమునకు శని, గురుల దృష్టి ప్రాప్తించుట విశేషము.

ఈ జాతకమునందు ప్రాప్తించిన మహాయోగములు.

1. రవి కేంద్రమందు చంద్ర స్థితి శుభము.

2. చంద్ర చతుర్థ కేంద్రమందు బుధ, శుక్రులున్నందున ప్రాప్తించిన సునఫాయోగము.

3. పాప ఉభయచరీ యోగము. శని, కుజులు రవికి ద్వితీయ దశములున్నందున ప్రాప్తించినది. మిశ్రమ ఫలప్రదము.

4. లగ్న, వ్యయాధి పతులు పరస్పర కేంద్రములందున్నందున ప్రాప్తించిన పర్యాతయోగము. జాతకులకు మిశ్రగ్రహ దృష్టి ప్రాప్తించినందున అసంపూర్ణమయినది.

5. ఉచ్చనొందిన శుక్రుని నవాంశనాథుడు (శుక్రుడు) స్వక్షేత్ర వర్గి అయి అంశయందు కేంద్రమందున్నందున ప్రాప్తించినది ఈ యోగము కర్మిమరీతిని ప్రాప్తింపవలెనన్న ఉచ్చగ్రహ అంశనాథుడు రాశియందు కేంద్రకోణములగుస్థానాలేక ఉచ్చలేక మిత్రక్షేత్రములందుండ వలెను. అందు మూలమున ఈ యోగము నిమిత్తమాత్రము- అంశయందుండుట కూడ ఈ యోగకారణమని కొందరు అభిప్రాయ పడినందున ఈహంశమును వివరించడమైనది.

6. పంచమ వ్యయాధిపతుల పరివర్తనచే ప్రాప్తించిన దైన్యయోగము, పాపము.

7- పంచమాధిపతియొక్క నవాంశనాథుడు ఉచ్చనొంది భాగ్యాధిపతి యతి నొందగా ప్రాప్తించిన భారతి యోగము ఇందు పంచమాధిపతి శుక్రుడు, ఈతని నవాంశనాథుడు కూడ ఈ గ్రహమే అయి వున్నందున ఈయోగము సంపూర్ణ మనరాదు-

8. షష్ఠాధిపతి నీచనొందిదశమాధిపతి ఉచ్చనొందగా ప్రాప్తించినది.

9. పంచమషష్ఠాధిపతులు తృతీయ భావగతులైనందున ప్రాప్తించినది. ఇది పాప కారణము. ఈయోగమును శరదీపశక్తి యోగమందురు.

10 చంద్రునకుచతుర్థమందు శుక్రుడున్నందున ప్రాప్తించిన దారయోగము.

11. రవి, బుధులు గురుక్షేత్రనవాంశలయినందున ప్రాప్తించిన కేసరి యోగము.

ఇతర రాజయోగములు

1. లగ్నాధిపతి యగు శని, ధనమందు వర్గోత్తముడైనందున, లగ్నము వర్గోత్తమమైనందున ఈ జాతకుడు జన్మతః నాయకుడైనాడు.

2. చతుర్థ భావము లగ్నాధిపతి వీక్షణనొందుటేగాక భావాధిపతి యోగకారకుడయి భావమందున్నందున బలయుతమైనదగుటచే ఈ జాతకునకు రాష్ట్రీయ రాజ్యాంగ మందు (హోమ్ పాలిటిక్స్) ఆధిక్యత ప్రాప్తించినది.

3. లగ్నాధిపతి నవాంశలగ్నాధిపతి లగ్నము బలయుతము లైనందున ఈ జాతకునకుఅమాత్య యోగముప్రాప్తించును.

4. దశమాధిపతి శుక్రుడుతృతీయ భావగతుడయినందున ప్రాప్తించురాజయోగము అస్థిరము. కొన్ని దశాంతర్దశలందు మాత్రముండును.

గురు, శుక్రులు స్వనవాంశ యందున్నందున యోగము ప్రాప్తించిననూ వారలకు పష్టాష్టమ స్థితి ప్రాప్తించుట పాప ఫల సూచకము.

6 చంద్రలగ్నాధిపతి చంద్రునకు ఉచ్చయములగు శుభగ్రహ క్షేత్రము లందున్న రాజయోగము.

7. కుజుడు మేషమందు 7వ భాగగతుడైనందున ప్రాప్తించిన రాజయోగము.

8. అష్టమ భావగతుడగు రాహువుచే ప్రాప్తించిన రాజయోగము. ఉత్తమము.

9. బుధునకు ప్రాప్తించిన నీచభంగ రాజయోగము, ఈనీచభంగము.

10. శుక్రునిచే ప్రాప్తించినది. శుక్రుడు చంద్ర కేంద్రమందుండుట శుభము.

ఈ జాతకునకు రవి, శుక్రులదశలు బాల్యమందు గతించుట శుభమైనది- 28 వ సంవత్సరమందు చంద్రదశ ప్రారంభమైనది- అనంతరము ప్రాప్తించిన కుజ, రాహు దశలు యోగదశలు చంద్ర దశ 1984 ఆగస్టు 28 నుండి ప్రారంభము కాగా ఈజాతకుని రాజకీయ జీవితము ఉత్తమస్థాయి నొందినది. ప్రస్తుతము జరుగుచున్న రాహు మహాదశ 1961 ఆగస్టు 28వ ప్రారంభమయినది- రాహుమహాదశా, శుక్రాంతరము 1966 మార్చి 11 తేదీతో అంతమగుచున్నది- అనంతరము ప్రాప్తించు రవ్యంతరము విచారింపగా, రవి క్షేత్రమందు (భావమున) గ్రహపున్నాడు- వీరిరువురి మధ్య దూరము 144 భాగములున్నది- ఈ అంతరమందు, తరువాత ప్రాప్తించు చంద్ర, కుజాంతరముల దు ప్రాప్తించనున్న ఫలముల రాబోవువ్యవధి దు నెరుగనగును-

తొలిసారిగా అభినేత్రి పాత్రిక తరధరించినపాత్రకు ఒకపాట కానేపాడింది. సహనాయకులు ఘట్టమనేని, ఎన్. సి. కృష్ణన్, ఆనందదేవ్, శ్రీ సారథీ స్టుడియోస్‌లో పి. ఏ. పి. విజయదాముడేశ్వరీ పిక్చర్స్ వారుకలిసి నిర్మిస్తున్న చిత్రనిర్మాణం ఈనెల 19తో ముగుస్తుంది.

ఖద్దరు శాల్వా

(4 వ పేజీ తరువాయి)

పందిరి మంచంమీద ప్రక్కవేసింది. అది చూస్తే తనబిడ్డ మండింది. కాను ఖద్దరు వాడకం మొదలెట్టినట్లు ఏ అధికారికైనా తెలుస్తే తానూ మారాడనుకోరూ? రాజభక్తుడుగా తన ఖ్యాతి గంగలోకలిసిపోదా? అంటుకని ఆమె మీద విరుచుకపడ్డాడు. చిన్న బుచ్చుకొన్న ముఖంతో ఆమె వాటిని తీసివేసింది-

చిదంబరంగారి దీనావస్థ చూచిన విరయ్య పైనుపులోంది తమరు బయలుదేరాలి బాబూ అని హెచ్చరించారు. యజమాని తెల్లపంచె మీద పొడుగుకోటు వేసుకొని దాని మీద ఖద్దరు శాల్వా కప్పుకొనివెడుతూంటే విశ్వాసపాత్రుడైనవిరయ్య మురిసిపోయాడు. ఎన్నాళ్ళ నుండో కనబడని రీతిగా యజమాని తనకు నీడు కనబడ్డాడని.

[5]

పాఠశాల హడావుడిగాపుంది. పిల్లలు ఉపాధ్యాయులు ఇతరప్రేక్షకులతో చిదంబరంగారిని చూడగానే బాలసుందరంగారి ముఖం విప్పారింది. సంతోషంగా అయన్ని ఆహ్వానించి, ఆదరంగా ఆయనను ప్రధాన అతిథి జానకీదేవిగారికి పరిచయము చేయడమే కాకుండా ఆమె ప్రక్కనున్న కుర్చీలో కూర్చోపెట్టాడు టీ పార్టీలో.

విందు ప్రారంభమైంది, జానకీదేవిగారేదో చెబుతోంది. చదువుకున్న అడవాళ్ళతో మాట్లాడడానికి కొంత అలవాటుండాలేమో- తన కేమీ మాట్లాడడానికి తోచడంలేదు. ఉండి ఉండి హటాత్తుగా అంది "తమకు ఒక విషయం గుర్తుండకపోవచ్చు- పాతికేండ్లనాడు దేశసేవకగా మాఖాదీ అమ్మకానికి మీ యింటికి వచ్చాను- ఇక్కడ ఒక సోదరి ఎవరిచేతనైనా ఖద్దరు కొనిపించవచ్చుకాని మీ చేత కొనిపించలేమని మీరు తీవ్ర రాజభక్తులని చెప్పింది- నాకెందుకో పట్టుదల వచ్చి వారిచేత కొనిపించకపోతే ఖాదీ విక్రయమేగాదు ఖాదీ వస్త్ర ధారణ కూడా మానేస్తానన్న- భయం భయంగానే మీ దగ్గరకు వచ్చాం మేమిద్దరం- మీరు కాదనకుండా ఖద్దరుకొని మా మాట మన్నించారు- నా సత్యాగ్రహి జీవితంలో ఇది మరువరాని సంఘటన" అన్నది-

చిదంబరంగారి కాళ్ళు గాలిలో తేలిపోతున్నాయి- తన జీవితము రాజభక్తి యిసుకతో నిండిన ఒక ఎడారి అనుకొన్నాడు- అందులో ఒక ఒయాసిస్ వుందన్నమాట- ఆయన కళ్ళు హాల్లో పెట్టబడివున్న గాంధీ మహాత్ముని పటంవంకకు మళ్ళాయి. బాపూ, చెయ్యి కట్టుండి కూడా నీ ఉద్యమంతో సహకరించని నన్ను మన్నించవూ అని ఆయన బాపూను మనస్సులోనే వేడుకొన్నారు. కరుణామూర్తి బాపూజీ చిత్రం సౌజన్యపూరితమైన చిరునవ్వుతో చూచిందిఆయనవంక.

పోలీస్ కస్టడీ నుండి ఇద్దరు ఖైదీల పలాయనం

హైదరాబాదు, ఫిబ్ర 12

అనంతపురం సబ్‌జైలు నుండి విచారణకై చిత్తూరుకు రైలులో తీసుకొని వెళ్ళుతుండగా ఒకరు, భువనగిరి సబ్‌జైలునుండి ఒకరు మొత్తము ఇద్దరు ఖైదీలు పోలీసు కస్టడీనుండి తప్పించుకొని పారిపోయారు. రైలులో ఖైదీని కాపుకొనిఉన్న కానిస్టేబుల్‌లు విద్యుర పోతుండగా అతనుతప్పించుకొనివారి అయినాడట. భువనగిరి సబ్‌జైలు నుండి పారిపోయినవ్యక్తి 21 సంవత్సరాల వయస్సుగల గొల్లెల కాపరి.

అంజలి
ఆనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74815
నేడు ఉ॥ 10-30 కు
మర్మయోగి
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, గుమ్మడి, కృష్ణకుమారి, కాంతారావు.

నేడే చూడండి
ఆనంద్ గౌరి ఫిల్మ్స్ సమర్పించు
పద్మిని పిక్చర్స్:
కథా నాయకుడు కథ
(ఈస్టుమన్ కలర్) (తెలుగు)

దర్శకత్వం: బి. ఆర్. పంతులు
సంగీతం: కోదండపాణి
తా: యం. జి. రామచంద్రన్, నంబియార్, అందాల నాట్యతార జయలలిత, యల్. విజయలక్ష్మి.
రీగల్-హైదరాబాద్. హై
ఆటలు: 2-30, 6-00, 9-30
-పూర్ణా రిలీజ్

నేడే చూడండి

మొనగాళ్ళకు మొనగాడు
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్-వరంగల్
ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్
అనిల్ ప్రసాద్ ఎంటర్ ప్రైసెస్
-విడుదల నవయుగ

2వ వారం
మాధవి ప్రొడక్షన్స్:
పాండవ వనవాసం
తా: ఎన్. టి. రామారావు సావిత్రి, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, రాజనాల, హరనాథ్.
జగత్ టాకీస్-హైదరాబాద్
ఆటలు: 1-45, 6-00, 9-30

26 వ గొప్ప వారం
శ్రావ్యమైన సంగీతం, మధురమైన నృత్య వేళాలతో హృదయ వినోదాన్నిచ్చే చిత్రం
రామానంద్ సాగర్ వారి: ఆర్జూ
(ఈస్టుమన్ కలర్)

రచన, నిర్మాత దర్శకత్వం: రామానంద్ సాగర్
సంగీతం: శంకర్ జైకిషన్
తా: రాజేంద్రకుమార్, సాధన, ఫిరోజ్, జాజిమ, మహమూద్, నజీర్ హుసేన్, ధుమల్, వాసాపాల్కర్, మదన్.
జమ్ఖండ్-(వరంగల్, హైదరాబాద్)
ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30
—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

11వ సంయుక్త వారం
ఇండియాగేట్, కన్నాట్ ప్లేస్, సఫ్దర్‌జంగ్, లోడి గార్డెన్స్ బుద్ధజయంతి పార్కు దృశ్యాలను వెండితెరపై చూచి ఆనందించండి
కిరన్ ప్రొడక్షన్స్:
నీలాఆకాష్
(ఈస్టుమన్ కలర్)

నిర్మాత మరియు దర్శకుడు: రాజేంద్రభటియా
సంగీతం: మదన్ మోహన్
కథ: మోహన్ కుమార్
తా: ధర్మేంద్ర, మాలాసిన్హా, మెహమూద్, శశికళ, రాజ్ మెహర.
ప్యాలెస్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్ సాయిటాకీస్ బొల్లారమ్
రోజు 8 ఆటలు: 8-00, 6-15, 9-30
—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

6వ సంయుక్త వారం
అధునాతన నృత్యాలు సాహస కృత్యాలుగల చిత్రం.
సువర్ణా ఫిల్మ్స్:
ఆటబొమ్మలు
(తెలుగు)

తా: ఎస్. వి. రంగారావు, కాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గిరిజాంజలి, జి. వరలక్ష్మి.
దర్శకత్వం: జి. విశ్వనాథం
సంగీతం: కోదండపాణి
దీపక్ హైదరాబాద్ * సెలెక్ట్ బొల్లారమ్
ప్రతిరోజు 8 ఆటలు: 8-00, 6-15, 9-30
మరియు రాజరాజేశ్వరి - వరంగల్
-ఎస్. ఎస్. ఎ.పి. రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి
తేజ్ పిక్చర్స్: "రాకా"
(కొంతభాగం కలర్)

తా: దారాసింగ్, ముంతాజ్, కె. ఎన్. సింగ్, శ్యామ్‌కుమార్, టున్ టున్, షకీలాబాను భూపాలి, కొత్తనటి మధుబాల చెల్లెలు గంగ, సౌదాగర్ సింగ్.
దర్శకత్వం: కేదార్ కపూర్
సంగీతం: దత్తారామ్
ఎస్టేట్ హైదరాబాద్ జియా మల్లేపల్లి మనోహర్ సికింద్రాబాద్
నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
—మెహత, పోకోపి రిలీజ్

ఫిబ్రవరి 18 శుక్రవారం
మార్నింగ్‌షోతో ప్రారంభం

యన్. టి. రామారావు బ్రహ్మనాయుడుగాను,
పద్మశ్రీ భానుమతి నాగమాంబగాను
నటించిన మహోజ్వల చారిత్రాత్మక చిత్రం.



ఆంధ్ర తేజముతో పరిఢిల్లిన తెలుగు బిడ్డల వీరగాథ

శ్రీ అనురూపా ఫిలిమ్స్

పల్నాటి యుద్ధము

శ్రీ సి. పుల్లయ్య దర్శకత్వం — స్వాగతం రామినాయుడు S. రాజేశ్వరరావు — ఉషాకిరణ్

తారాగణం:- కాంతారావు, అంజలి, గుమ్మడి, హరనాథ్, జమున, బాలయ్య, రాజనాల, వాసంతి, ప్రభాకరరెడ్డి, ముక్కామల, ఎల్. విజయలక్ష్మి, మిక్కిలినేని, త్యాగరాజు వగైరా.

ప్యాలెస్ * అంజలి
హైద్రాబాద్ సికింద్రాబాద్

ఆటల సమయములు:
10-30, 2-00, 6-00, 9-30 — 10-30, 2-15, 6-00, 9-30

అడ్వాన్సు బుకింగ్: 14-2-66 నుండి

ఉ॥ 11-00 నుండి 12-00 గం. సా॥ 3.00 నుండి 4-00 వరకు రు. 3-00, 2-35
ఉ॥ 11-00 నుండి సా॥ 6-00 వరకు రు. 2-90 క్లాసుకు మాత్రం

అశోక్ పిక్చర్ ప్యాలెస్ — వరంగల్ — నిజామాబాద్
శ్రీనరసింహ టాకీస్ — నాగార్జునసాగర్

తదుపరి మార్పు:
సుందర్ టాకీస్ - ఖమ్మంమెట్

-PIONEER

4వ సంయుక్త వారం

వెండితెర అందాల సుందరులు గీతాంజలి, రాజశ్రీలు, నటనాకౌశలంతో తారాపథం అందుకుంటున్న నూతన కథానాయకుడు శోభన్‌బాబు విలాసాలు విభ్రాంతులు కలిగిస్తూ అందించిన ఓ సోందగాథ

గౌరీ ప్రొడక్షన్స్
రాధమ్మ పెళ్ళి
పేరు మోసిన కథ

విశ్వనాథ్: S. భావనారాయణి దర్శకత్వం: K. S. R. దాస్

నిర్మాత: వై. వి. రావు — సంగీతం: కోదండపాణి

తా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, టి. వి. ఎస్. కె. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

అశోక్ హైద్రాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

2వ వారం: మార్కండేయ-వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

Editedprinted and published by N. Narothama Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad

కిటికీలో కిష్టాయ్

రోడ్డు మీదికి వెళ్ళితే నైరికి ఖూబండ్లు మోటార్లు వస్తూపోతూ ఉంటాయని కిష్టాయిని ఒక కంట కనిపెట్టే ఉంటూరువాళ్ళింటిలో పెద్దవాళ్లందరూ. కిష్టాయికి నడకనేత వచ్చాక, ఒక్క క్షణమయినా ఒక చోట ఉండట లేదు. గేటు తీసుంటే చాలు రోడ్డు మీదికి పరుగెత్తటమే. అందుకే బయటిగేటు వేసే ఉంచుతాడు. అయితే కిష్టాయ్ అరుగోటాకి వాళ్ళ జాంపొందులోనే లోలెకు చోటుంది. అయినా వాడికి రోడ్డుమీదికి పరుగెత్తాలంటేనే ఇష్టం. అలాపరుగెత్తేటప్పుడు వాడికి చాలా సంతోషంగా ఉంది, వచ్చేపోయేబండ్లను కూడా చూడడు. అందువలనే వాళ్ల పెద్దవాళ్ళు గేటు వేసేసుంటారు. కిష్టాయి గేటు ఎక్కి దూకిపోవటానికి కూడా ప్రయత్నం చేస్తూ ఉంటాడు. అయితే గేటు చాలాఎత్తు. ఎక్కటం దుమకటం కూడా కిష్టాయివలన కావటము లేదు. అలా దూకటానికి వీలు అయితే ఒక్క క్షణమయినా ఇంటిలో ఉండేవాడేకాదు.

అయితే కిష్టాయికి కూర్చోటానికి ఒక ఇష్టమైన చోటుంది! అది వాళ్ళ పెద్దకిటికీ. ఆ కిటికీ దారి ప్రక్కగానే ఉంటుంది. ఆ దారివెంట పోయేవాళ్లందరూ ఆ కిటికీ ప్రక్కగానే వెళ్తుతూ ఉంటారు. కనుక కిష్టాయి ఆ కిటికీలో కూచుని ఆ పోయే వాళ్ళను చూస్తూ ఉండటమే కాకుండా వలకరిస్తూకూడా ఉండేవాడు.

అలా వెళ్ళే వాళ్ళలో జానువాండ్లు అమ్మేవాడు ఉంటాడు. సపోటావండ్లు అమ్మేవాడూ ఉంటాడు. బత్తాయిలు అమ్మేవాడు కూడా ఉంటాడు. అరిటి పండ్ల బండ్లు కిటికీ ప్రక్కగానే పోతూ ఉంటాయి. చిన్నపిల్లలు, మునలివాళ్లు పొలాలకు పోయేవాళ్లు. లంబాడీలు- ఇంకా ఎవరెవరో, ఎవరెందరోపోతూ ఉంటే చూస్తూఉంటే కిష్టాయికి చాలా హుషారుగా ఉంటుంది. ఒక్కొక్కసారి కొందర్ని వలకరించాలనిఉంటుంది కూడా.

ప్లూట్‌లూ, బూరాలూ అమ్మేవాడు ప్లూట్ ఊదుకుంటూ దారినే వెళ్ళుతూ ఉన్నాడు. అంటే కిటికీ ప్రక్కగానేగా. కిటికీలో కిష్టాయి కూచుని ఉన్నాడు. అమ్మేవాడుపాడే పాట - ప్లూటు మీద - ఎంతో బాగుందనుకున్నాడు. ప్లూటుకొనియ్యాలి. సంతోషం పట్టపగ్గాలు లేకుండా ఉంది. ప్లూటువాడు కిటికీకి సరిగా రాగానే - "ఏయ్, ఒక ప్లూటు ఇయ్యి" అని అడిగాడు.

ప్లూటువాడు తను పాడుతున్న పాటను ఆపి "రెండు అణాలు" అని, ఒక ప్లూటు తీసిచ్చాడు కిటికీలోంచి. ప్లూటు నోటిలో పెట్టుకుని కిష్టాయి ఊదాడు. ప్లూటు పాడింది. కిష్టాయికి తను ఎంతో గొప్పవాడ ననిపించింది. ప్లూట్‌లు అమ్మేవాడు ఎంతో మంచివాడనిపించింది. కిష్టాయి ప్లూటు ఊదుతూనే ఉన్నాడు. ప్లూట్ పాడుతూనే ఉంది. ప్లూట్లవాడు "అబ్బాయ్, నీకు ప్లూట్ ఊదటం బాగానే వచ్చునే" అని మెచ్చుకొన్నాడు.

"బాగానే వచ్చు" అని కిష్టాయి సంతోషంగా అన్నాడు.

"అయితే పైసలు తెచ్చియీ" అన్నాడు ప్లూట్లవాడు.

తనకు సంబంధం,లేనట్లు పైసలా? "అమ్మనడుగు" అన్నాడు కిష్టాయ్ ప్లూటును ఊదనివ్వకుండా మాటి మాటికి ప్లూట్లవాడు వలకరిస్తున్నందుకు కోపం వచ్చింది. ఇక వాడు ఎంతవలకరించినా వలకకుండా ప్లూట్‌ను ఊదుకొంటూనే ఉండాలి అనుకొన్నాడు. ప్లూటును నోట్లో బాగా అమర్చుకొని బుగ్గలు బాగా బూరటించి, ఊదటం సాగించాడు. ప్లూట్‌ను ఎలా ఊదుతున్నాడంటే పాటలా వంకర్లువంకర్లుగా. పెద్దగా, వెంటనే నెమ్మదిగా, ఆ వెంటనే మరి పెద్దగా సంగీతం తీస్తూ పాడుతూనే ఉన్నాడు ప్లూట్లవాడికి చాలా కోపం వచ్చింది. తన రెండణాలూ ఇవ్వకుండానే ఊదుతూ ఉన్నాడని, అంతసేపూ అక్కడే ఉంటే, తనుఇంకా అమ్ముకోలేనిన ప్లూట్లు యెన్నో వున్నాయి కదా, అవి ఎప్పుడు అమ్ముకుంటాడు? అందుకే కోపము వచ్చింది, ప్లూట్లవాడికి.

"నా ప్లూట్ వాకిస్తేయ్, పైసలన్నా వెంటనే తెచ్చియ్" అన్నాడు కోపంగా ప్లూట్లవాడు.

"ఈప్లూట్ వాకుకావాలి, అమ్మనడిగి పైసలుతీసుకోపో" అన్నాడు కిష్టాయ్.

"అమ్మనుపిలుపుమరి" అన్నాడు వాడు.

"అమ్మ కోప్పడుతుంది" అన్నాడు కిష్టాయ్.

"అయితే ఎందుకు తీసుకున్నావ్ వాప్లూట్? ఇచ్చెయ్" అన్నాడు ప్లూట్లవాడు

"వేరియ్యను" అన్నాడు కిష్టాయి కోపంగా.

"మంచివాడవే" అంటూ కిటికీలోకి చెయ్యి పోనిచ్చి ప్లూట్ తీసుకో పోయాడు ప్లూట్లవాడు. కిష్టాయి ప్లూట్‌ను గట్టిగా పట్టుకుని పెద్దగా ఏడ్చాడు. ఆడుకునేవాళ్ళు అమ్మ ఇంట్లో నుంచి వచ్చి ఇదంతా చూసి, "ఏమిట"ని అడిగింది.

"నాప్లూటు తీసుకుంటున్నాడు" అని కిష్టాయి అమ్మతో చెప్పాడు.

"నీకు ప్లూట్ ఎక్కడిది?" అని అడిగింది అమ్మ

"అయనదగ్గర తీసుకున్నా" అన్నాడు కిష్టాయి.

"మరిడబ్బులివ్వందే ప్లూట్ నీదిఎలా అవుతుందీ?" అని అడిగింది అమ్మ.

"డబ్బులు వాదగ్గరలేవు" అన్నాడు కిష్టాయి నిశ్చింతగా, ప్లూటి నోట్లో పెట్టుకుని, బుగ్గలు బూరటించి 'ఇక పాట ఆపకూడదు' అనుకున్నట్లు పాడటము సాగించాడు.

అమ్మనవ్వుతూ డబ్బులు తెచ్చి ప్లూట్లవాడికి ఇచ్చేసి పంపించింది.

ఇలాకిష్టాయి అమ్మదేప్లూట్ కొనిపించాడు ఇలాగే, రోజూ పిప్పరమెంట్లు, పండ్లు ఆటవస్తువులూ, ఆ కిటికీలో కూచుని అమ్మతో నేలా చేస్తూ ఉంటాడు.

—"అన్నయ్య"

కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు
ఫోన్ నెంబరు 42262

హైద్రాబాదు, ఫిబ్ర 12

మిరపకాయలు	180-00	200-00
ఉలిగడ్డ	1_-00	20_00
చింతపండు	90-_0	200-00
నువ్వులు	150-_0	175-00
కుసుమలు	95-00	100_00
ఆముదాలు	100-00	105-00
వేరుశనగపప్పు	188_00	190_00
ధనియాలు	22_-00	245-00
ఎల్లిపాయలు	35-00	60-00
పసుపుగోల	90_00	130_0
పసుపుకాడి	85_00	100-00
ఉలవలు	64-00	65-00
బెల్లము	38-00	8_00
తయిదలు	66_ 0	67_00
కందులు పె॥	74_00	83-00
కందులు చి॥	68_00	72_00
పెసళ్ళు	80-00	83_00
మినుములు	75_00	81 00
శనగలు	112-00	115_00
పత్తిగింజలు	64_00	65_00
మినుప పప్పు	100-00	104_00

రొడీషియాపై బ్రిటిష్ దిగ్బంధన వైఫల్యం

తిరుగుబాటు ప్రభుత్వ ప్రధాని ప్రకటన

సాల్‌బరీ, ఫిబ్ర 12

రొడీషియా స్వాతంత్ర్యాన్ని భంగపరచుటకు బ్రిటన్ సాగిస్తున్న ఆర్థిక యుద్ధాన్ని తట్టుకుని తమ ప్రభుత్వం మనగలుగుతున్నదని తిరుగుబాటు నాయకుడు ఇయాన్ స్మిత్ అన్నారు.

రొడీషియా ఏకపక్షంగా స్వాతంత్ర్యము ప్రకటించుకొన్న తర్వాత గడచిన 90 రోజులలో జరిగిన పరిణామాలను వీరు తమ రేడియో-టెలివిజన్ ప్రసంగంలో సమీక్షించారు

రొడీషియాకు వ్యతిరేకముగా బ్రిటన్ ప్రధానిసాగించిన ప్రచారాన్ని తిరిగి వారి ముఖంమీదే కొట్టినట్లు స్మిత్ చెప్పారు.

రొడీషియాపై ప్రపంచ దేశాలు విధించిన మానా దిగ్బంధనాన్ని యెలా తట్టుకోవలసిందీ తామింకా ఆలోచించలేదని వీరు అన్నారు.

రొడీషియాకు ఇంకా అధికముగా మానె సరఫరా జరుగుతున్నట్లు స్మిత్ చెప్పారు-

ఆహార పరిస్థితిపై నేడు ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీనగర్, ఫిబ్ర 12

దేశంలో నియంత్రణ దిగుబడి పరిస్థితి, రేషనింగు విధానం అమలును సమీక్షించడానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేపు న్యూఢిల్లీలో సమావేశమౌతారు. కాటక స్థితిగల ప్రాంతాలలో నవోయతా చర్యలు, ధాన్యం దిగుమతి అవసరాలు కూడా పరిశీలనకు వస్తాయి.

ఈసమావేశంలోనే కేరళ పరిస్థితిని గురించి కేంద్రాహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం దక్షిణాదిరాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చిస్తారట. ఆహార మండలాల రద్దువిషయం రేపు పరిశీలనకు రాదంటున్నారు.

13వ సంయుక్త వారం

రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ వారి...

జమీందార్

అద్భుత అపరాధ పరిశోధక చిత్రం!

దర్శకత్వం: వి. మధుసూదనరావు.
నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి

సాగర్ - హైద్రాబాద్ — అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

-వాణి రిలీజ్

నేటి రాత్రి — నేటి రాత్రి

అందరి ఏకగ్రీవ ప్రశంసలందుకొన్న సంగీత సామ్రాజ్యము

నౌషాద్ యొక్క

సంగీతము జంటనగరముల హృదయములను చూరగొన్నది...

ఎస్. ఎస్. ఐ. ఫిలిమ్స్:

సాజ్ ఔర్ ఆవాజ్

(ఈస్టుమన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, సైరాబాను, కన్హయ్యలాల్, నిరంజన్‌శర్మ, సింధు, అసిత్‌సేన్, లీలామిశ్ర, సబితాచటర్జీ, కుమారి పద్మ, ముమ్‌తాజ్ బేగమ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ — సంగీతం: నౌషాద్

రాయల్ * ఆషా
హైద్రాబాద్ — హైద్రాబాద్

నేడు 4 ఆటలు: 12.15, 3.15, 6.15, 9.30

నటరాజ్ - సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 12.30, 3.30, 6.30, 9.30

-ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 12-2-1966

వాయిదాపడినట్టి హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశము 14 ఫిబ్రవరి 1966 ఉదయం 11 గంటలకు మరియు పగలు 3 గంటలకు దారుసఫాలోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరుగుతుంది. అందు 1966-67 సంవత్సరపు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ అంచనాలపై స్థాయీసంఘ సిఫారసులు పరిశీలింపబడుతుంది.

కార్యదర్శి

ప్రభాత్ - హైద్రాబాద్‌లో
సోమవారంనుండి గురువారం వరకు ఉ॥ 11-00 గం.
ప్రత్యేక ఆటలు:

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్: పెండ్లి పిలుపు

తా: ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, కన్నాంబ, సి. ఎస్. ఆర్., సూర్యకాంతం.

12వ సంయుక్త వారం

మహాభారతంనుండి గైకొన్న మహోజ్వల పౌరాణిక గాథాచిత్రం

ప్రభాత్ (హైద్రాబాద్) — ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 3 ఆటలు: 1-45, 5-45, 9-30

రామా (వరంగల్) — అశోక్ (నిజామాబాద్) — శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)

శ్రీ కిష్ణమహాల్ - నాగార్జునసాగర్

-ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్